TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

# తెలంగాణ శాసనసభ

తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 112 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | శనివారం 28 సెప్టెంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

## నేడు హైదరాబాద్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము... నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు



- హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు
- ఉదయం తొమ్మిది గంటల నుంచి పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపు
- బేగంపేట నుంచి బొల్లారం వరకు ట్రాఫిక్ మళ్లింపు ఉంటుందన్న అడిషనల్ సీపీ

2

## అక్టోబర్‌లో భారత్‌కు మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు



మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు అక్టోబర్ రెండో వారంలో అధికారికంగా భారత్‌లో పర్యటించనున్నట్లు అక్కడి అధికారిక వర్గాలు వెల్లడించాయి.ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై ఆయన ప్రధాని మోదీతో చర్చించనున్నట్లుగా వెల్లడించాయి.

2

## కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఆయన కుటుంబంపై కేసు..!



2

కాంగ్రెస్ నేతలు చిక్కుల్లో పడుతున్నారు. మొదట కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య.. ఇప్పుడు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే న్యాయపరమైన సమస్యలతో సతమతం అవుతున్నారు.మల్లికార్జున్ ఖర్గేతో పాటు ఆయన కుటుంబ సభ్యులు అవినీతికి పాల్పడ్డారని ఆరోపిస్తూ బీజేపీ నేత ఎన్ఆర్ రమేష్ కర్ణాటక లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు.

## ఆప్‌కు షాక్.. ఎంసీడీ స్టాండింగ్ కమిటీ సీటు బీజేపీ కైవసం



2

బీజేపీకి చెందిన సుందర్ సింగ్ తన్వర్ ఢిల్లీ మున్సిపల్ స్టాండింగ్ కమిటీ సీటును కైవసం చేసుకుంది. బీజేపీ అభ్యర్థి సుందర్ సింగ్ 115 ఓట్లు గెలుచుకోగా..ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థికి ఒక్క ఓటు కూడా రాలేదు.

# ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులు పర్యాటక ప్రాంతాలను ఉచితంగా చూడొచ్చు



- విద్యార్థులకు ఉచిత పర్యాటక, చారిత్రక ప్రదేశాలను సందర్శించే అవకాశం కల్పిస్తామని వెల్లడి
- కట్టడాల పరిరక్షణకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని విజ్ఞప్తి
- చార్మినార్ పరిరక్షణ ప్రాజెక్టు కొనసాగుతుందని వెల్లడి

శాసనసభ / హైదరాబాద్ : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. విద్యార్థులకు ఉచితంగా పర్యాటక, చారిత్రక ప్రదేశాలను సందర్శించే అవకాశం కల్పిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈరోజు 'తెలంగాణ దర్శిని' కార్యక్రమానికి సంబంధించిన జీవోను జారీ చేసినట్లు వెల్లడించారు. చారిత్రక, పర్యాటక ప్రాంతాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు తెలంగాణ దర్శినిని రూపొందించారు.తెలంగాణ దర్శిని పోస్టర్‌ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి మాట్లాడుతూ... మన సంస్కృతికి చిహ్నంగా ఉన్న కట్టడాల పరిరక్షణకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని కోరారు. రాష్ట్రంలో సంక్షేమంతో పాటు పర్యావరణ రంగాన్ని కూడా ముందుకు తీసుకు వెళతామన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల నగరంలోని ఎన్నో చారిత్రాత్మక కట్టడాలు శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. పాత అసెంబ్లీ భవనాన్ని పునరుద్ధరిస్తున్నట్లు చెప్పారు. అందులో శాసన మండలిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. జూబ్లీహాలును కూడా పరిరక్షించాల్సి ఉందన్నారు. ఉస్మానియా ఆసుపత్రిని గోషామహల్‌కు తరలించి ప్రస్తుత భవనాన్ని పరిరక్షించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. చార్మినార్ పరిరక్షణ ప్రాజెక్టు కొనసాగుతోందని, అలాగే హైకోర్టు భవనం, సిటీ కాలేజీ భవనం, పురానాపూల్ బ్రిడ్జి వంటి చారిత్రక కట్టడాలను కాపాడుకోవాలన్నారు.

# పొంగులేటి ఇళ్లలో సుమారు 12 గంటల నుంచి ఈడీ సోదాలు

## లగ్జరీ వాచ్‌ల కొనుగోలు వ్యవహారం



2లో

శాసనసభ / హైదరాబాద్ : లగ్జరీ వాచ్‌ల కొనుగోలు వ్యవహారంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నివాసంలో ఈడీ అధికారులు సోదాలు కొనసాగుతున్నాయి. ఉదయం 5గంటల నుంచి ఆయన నివాసంతో పాటు బంధువుల ఇళ్లలోనూ ఈడీ సోదాలు చేపట్టింది. మొత్తం ఏడు లగ్జరీ వాచ్‌ల కొనుగోలు కోసం రూ 5 కోట్ల లావాదేవీలు క్రిప్టో, హోవాలా మార్గంలో జరిపారన్న వ్యవహారంపై ఈడీ సోదాలు చేస్తోంది. సుమారు 12గంటల నుంచి ఈడీ సోదాలు కొనసాగుతున్నాయి. రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇంట్లో, ఆయన బంధువుల ఇళ్లలో ఈడీ సోదాలు కలకలం రేపాయి.

## గ్రేటర్ పరిధిలో ఎలాంటి బ్యానర్లు, పోస్టర్లు అతికించవద్దు

- ఎలాంటి బ్యానర్లు అంటించవద్దని ఉత్తర్వులు జారీ చేశామన్న ఆమ్రపాలి
- కటౌట్లు, వాల్ పోస్టర్లు, వాల్ పెయింట్లపై సీరియస్‌గా వ్యవహరించాలని ఆదేశం
- సినిమాలకు సంబంధించిన పోస్టర్లు కూడా అతికించవద్దని స్పష్టీకరణ



2లో

## చిట్టీ... అవి రాత్రికి రాత్రే పుట్టుకు వచ్చాయా?: కేటీఆర్

- మూసీ నది సాక్షిగా లక్ష డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టామన్న కేటీఆర్
- తాము నిర్మిస్తే... మీరు కూల్చివేస్తున్నారని విమర్శ
- అధికారులు మీ టేబుల్ ముందు పెట్టిన డబుల్ లెక్కలు చూసి మతిపోతుందా? అన్న కేటీఆర్

2లో



## డిప్యూటీ సీఎం భట్టి ఇంట్లో చోరీ



# మూడోరోజూ ఉద్రిక్త పరిస్థితుల మధ్య మూసీ నది ప్రక్షాళన

2



### - పలు చోట్ల సర్వేకు అడ్డంకులు

శాసనసభ : / హైదరాబాద్ : మూసీ నది ప్రక్షాళన కోసం చేపట్టిన సర్వే మూడోరోజు కూడా ఉద్రిక్త పరిస్థితుల మధ్య సాగింది. నిర్వాసితులు సర్వే అధికారులను అడ్డుకోవడమే కాకుండా ఖాళీ చేయించేందుకు తీసుకొచ్చిన డీసీఎం వ్యాన్లను తిప్పి పంపించారు. అడుగడుగునా అధికారులతో వాగ్వాదానికి దిగుతూ ఇళ్లు ఖాళీ చేసేదే లేదని నినాదాలు చేశారు. లంగర్‌హౌస్, బహదూర్‌పురాలో పెద్దసంఖ్యలో బాధితులు రోడ్డెక్కి ఆందోళనకు దిగారు. న్యూ మారుతీనగర్‌లో స్థానికులు సర్వే అధికారులపై తిరగబడ్డారు. స్థానికులకు మద్దతుగా ఎంపీ ఈటల రాజేందర్ రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. మరోవైపు నిర్వాసితులను రెండు పడక గదుల ఇళ్లకు తరలించేందుకు జీహెచ్ఎంసీ 14 మంది హౌసింగ్ సిబ్బందిని ప్రత్యేకంగా నియమించారు.

## తిరుమలలో డిక్లరేషన్ రూల్ జగన్‌కూ వర్తిస్తుందిల



అమరావతి / శాసనసభ : జగన్ హయాంలోనే తిరుమల లడ్డూ కల్తీ జరిగిందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. లడ్డూలకు వినియోగించే నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు ల్యాబ్‌లో నిర్ధరణ అయిందని చెప్పారు. ఈ ఘటనకు సంబంధించిన నిజానిజాలు ప్రజలకు తెలియాలని డిమాండ్ చేశారు. మళ్లీ తప్పు జరగకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ అంశంపై పీసీసీ అధ్యక్షురాలిగా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి తాను లేఖ రాసినట్లు తెలిపారు. లడ్డూ కల్తీ ఘటనను సుమోటోగా తీసుకుని విచారణ జరపాలని కోరామన్నారు. మరోవైపు జగన్ తిరుమల పర్యటనలో డిక్లరేషన్ అంశంపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా ఆమె స్పందించారు. డిక్లరేషన్ రూల్ అందరికీ వర్తిస్తుందన్నారు. "రూల్స్ అప్లైడ్ ఫర్ ఆల్ పీపుల్" అని వ్యాఖ్యానించారు.

( మొదటి పేజీ తరువాయి )

## గ్రేటర్ పరిధిలో ఎలాంటి బ్యానర్లు,పోస్టర్లు అతికించవద్దు



గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇక నుంచి ఎలాంటి పోస్టర్లు అతికించవద్దని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ ఆమ్రపాలి వెల్లడించారు. ఎలాంటి బ్యానర్లు కట్టవద్దని, పోస్టర్లు అంటించవద్దని ఉత్తర్వులు జారీ చేశామన్నారు. ఆమె మాట్లాడుతూ... కటౌట్లు, వాల్ పోస్టర్లు, వాల్ పెయింట్లపై సీరియస్‌గా వ్యవహరించాలని సర్క్యులర్ జారీ చేశామన్నారు.సినిమాలకు సంబంధించిన పోస్టర్లు కూడా అతికించవద్దని స్పష్టం చేశారు. ఈ మేరకు డిప్యూటీ కమిషనర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా పోస్టర్లు అతికిస్తే మాత్రం జరిమానా విధిస్తామని హెచ్చరించారు. హైదరాబాద్ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

## డిప్యూటీ సీఎం భట్టి ఇంట్లో చోరీ - ఖరగ్‌పూర్‌లో ఇద్దరు దొంగల అరెస్ట్



రాష్ట్ర డిప్యూటీ సీఎంభట్టి విక్రమార్క మల్లు ఇంట్లో చోరీ జరిగింది. బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో చోరీకి పాల్పడిన దుండగులు పలు వస్తువులు ఎత్తికెళ్లినట్లు తెలిసింది. ఈ చోరీ కేసులో పశ్చిమ్‌బెంగాల్ పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఈ మేరకు ఖరగ్‌పూర్ జీఆర్పీ ఎస్పీ దేబశ్రీ సన్యాల్ వెల్లడించారు.తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంట్లో చోరీ కేసులో పశ్చిమ్‌బెంగాల్ పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఈ మేరకు ఖరగ్‌పూర్ జీఆర్పీ ఎస్పీ దేబశ్రీ సన్యాల్ వెల్లడించారు. ఖరగ్‌పూర్ రైల్వేస్టేషన్‌లో ఏడో నంబర్ ప్లాట్‌ఫాంపై జీఆర్పీ పోలీసుల తనిఖీలు నిర్వహించారు. అక్కడ అనుమానాస్పదంగా కనిపించిన రోషన్‌కుమార్ మండల్, ఉదయ్‌కుమార్ ఠాకూర్‌ను విచారించారు.డిప్యూటీ సీఎం భట్టి ఇంట్లో చోరీ వీరిద్దరూ భట్టి విక్రమార్క విదేశీ పర్యటనలో ఉండగా ఆయన ఇంట్లో చోరీకి పాల్పడిన నిందితులుగా గుర్తించారు. వారి నుంచి బంగారు, వెండి ఆభరణాలతో పాటు నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు బిహార్‌కు చెందిన వారని ఎస్పీ వెల్లడించారు. దీనిపై తెలంగాణ పోలీసులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు.

## నేడు హైదరాబాద్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము...



భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము (సెప్టెంబరు 28) హైదరాబాద్ రానున్నారు. నల్సార్ యూనివర్సిటీ 21వ స్నాతకోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. రాష్ట్రపతి రాక నేపథ్యంలో నేడు నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నారు. ఈ మేరకు అదనపు సీపీ (ట్రాఫిక్) విశ్వప్రసాద్ వెల్లడించారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి బేగంపేట, హెచ్‌పీఎస్, పీఎన్‌టీ జంక్షన్, రసూల్‌పురా, సీటీవో ప్లాజా, టివోలీ, కారానా, తిరుమలగిరి, లోతుకుంట, బొల్లారం రాష్ట్రపతి నిలయం ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపు ఉంటుందని తెలిపారు.నిన్న బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, వైద్య ఆరోగ్యశాఖ, అగ్నిమాపక, అటవీ, విద్యుత్, తదితర శాఖల ఏర్పాట్లపై కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమీక్ష నిర్వహించారు. రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా భద్రతా ఏర్పాట్లు, బందోబస్తును పర్యవేక్షించాలన్నారు. అనంతరం రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటు చేసిన 8 రాష్ట్రాలకు సంబంధించిన స్టాళ్లను, 4 ఫుడ్ కోర్టులను, మీడియా సెంటర్‌ను, ఇతర స్టాల్స్‌ను పరిశీలించారు.

## అక్టోబర్‌లో భారత్‌కు మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు



ఇటీవల ఇరు దేశాల మధ్య తలెత్తిన దౌత్య విభేదాల తర్వాత.. ముయిజ్జు భారత్‌కు రావడం ఇది రెండోసారి. ప్రధానిగా నరేంద్ర మోదీ మూడోసారి ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఇతర దేశాధినేతలతో పాటుగా ముయిజ్జు హాజరయ్యారు. అక్టోబర్ 7-9 తేదీల్లో ఆయన భారత పర్యటనకు రానున్నారని, 8వ తేదీన ప్రధాని మోదీ, ఇతర అధికారులతో చర్చలు జరపనున్నారని సమాచారం. ఇరుదేశాల సత్సంబంధాల బలోపేతంతో పాటు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం, ఇతర విషయాల గురించి ప్రధాని మోదీతో చర్చించనున్నారని సంబంధింత వర్గాలు పేర్కొన్నాయి.చైనా అనుకూలుడిగా పేరున్న ముయిజ్జు.. అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత తన మొదటి పర్యటన తుర్కియే, చైనాలో చేపట్టారు. భారత్ బలగాలు మాల్దీవులను విడిచివెళ్లిపోవాలని షరతు విధించడంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. అప్పట్లో మోదీ కేంద్ర పాలిత ప్రాంతం లక్షద్వీప్‌లో పర్యటించిన సమయంలో.. కొందరు మాల్దీవుల మంత్రులు చేసిన వ్యాఖ్యలతో ఇరుదేశాల మధ్య దూరం మరింత పెరిగింది. దాంతో సోషల్ మీడియాలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. బాయ్‌కాట్ మాల్దీవ్స్ పేరిట హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ అయింది. ఆ వ్యాఖ్యలతో తమ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని మాల్దీవుల ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన మంత్రులపై వేటు వేసింది.భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆగస్టులో మాల్దీవుల పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. ముయిజ్జుతో భేటీ అయిన మంత్రి ఇరు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చలు జరిపినట్లు పేర్కొన్నారు.

( మొదటి పేజీ తరువాయి )

## మూడోరోజూ ఉద్రిక్త పరిస్థితుల మధ్య మూసీ నది ప్రక్షాళన - పలు చోట్ల సర్వేకు అడ్డంకులు

హైదరాబాద్ మూసీ నది ప్రక్షాళనలో భాగంగా చేపట్టిన సర్వే స్వల్ప ఉద్రిక్తతలకు దారి తీస్తోంది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలోని మూసీ నది గర్భంలో ఉన్న నిర్మాణాలు, నివాసాలను తొలగించేందుకు మూడోరోజు ఆయా జిల్లాల రెవెన్యూ అధికారులు సర్వే కొనసాగించారు. నది గర్భంలో ఉన్న నిర్వాసితులకు నచ్చజెబుతూ మార్కింగ్ వేసేందుకు యత్నించారు. ఈ క్రమంలో చైతన్యపురి డివిజన్ పరిధిలోని గణేష్‌నగర్, న్యూమారుతీ నగర్‌లో కాసేపు ఉద్రిక్తత నెలకొంది. అధికారులు ఇంటికి మార్క్ వేయడానికి రాగా ఓ వ్యక్తి కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించాడు.సర్వే చేసేందుకు వచ్చిన అధికారులపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్కింగ్ చేయకుండా అడ్డుకున్నారు. నదికి సమీపంలోని నివాసాల వద్ద పెద్ద సంఖ్యలో మహిళలు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారికి మద్దతుగా మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ అక్కడికి చేరుకొని రోడ్డుపై బైఠాయించి సీఎంపై మండిపడ్డారు. మూసీ ప్రక్షాళన పేరుతో రేవంత్ రెడ్డి రాజకీయం చేస్తున్నారని విమర్శించారు.డీసీఎంలను అడ్డుకున్న మహిళలు : సాయిబాబా కాలనీలో రెవెన్యూ అధికారులు నిర్వాసితులను ఖాళీ చేయించేందుకు డీసీఎంలను తీసుకురాగా స్థానిక బీజేపీ నాయకులు, మహిళలు అడ్డుకున్నారు. దీంతో ఇరువురి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. స్థానికుల్లో కొంతమంది డీసీఎంలను ధ్వంసం చేసేందుకు యత్నించగా డ్రైవర్లు అక్కడి నుంచి వాహనాలను బయటికి తీసుకెళ్లారు. రెవెన్యూ అధికారులపై కూడా స్థానికులు ఎదురుదాడికి దిగడంతో పోలీసులు జోక్యం చేసుకొని అధికారులను అక్కడి నుంచి పంపించారు.బహదూర్‌పురా, లంగర్‌హౌస్‌లోనూ పెద్ద సంఖ్యలో మూసీ నది వాసులు ఆందోళనకు దిగారు. లంగర్‌హౌస్‌లో ఫిల్లర్ నెంబర్ 102 వద్ద ఆస్రంనగర్ కాలనీకి చెందిన సుమారు 100 మందికి పైగా రహదారిపై బైఠాయించడంతో రాజేంద్రనగర్ నుంచి మెహదీపట్నం వైపు వెళ్లే వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. తమ నివాసాలు అన్యాయంగా కూల్చివేస్తున్నారని, ప్రభుత్వం తమ నిర్ణయం పట్ల పునరాలోచన చేయాలంటూ నినాదాలు చేశారు. పోలీసులు కూడా వారిని అదుపు చేయలేకపోయారు. కాసేపటికి కాలనీవాసులే ఆందోళన విరమించడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపిన నిర్వాసితులు :బహదూర్‌పురా నియోజకవర్గం కిషన్ బాగ్, అసద్ బాబా నగర్, నంది ముసలైగూడాలోని స్థానికులు తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు భారీ ర్యాలీగా తరలివచ్చారు. బహదూర్ పురా ఎక్స్ రోడ్ వద్ద ఆందోళనకు దిగి నినాదాలు చేశారు. తమ నివాసాలను



కూల్చవద్దని, తమకు రెండు పడకల గదుల ఇళ్లు అవసరం లేదని ఆందోళన ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.మూసీ నది గర్భంలోని నిర్వాసితులను తరలించేందుకు జీహెచ్‌ఎంసీ ప్రణాళిక సిద్ధం చేసింది. బాధితులకు 14 చోట్ల రెండు పడకల గదుల ఇళ్లు కేటాయించారు. నిర్వాసితులను అందులోకి సురక్షితంగా తరలించేందుకు 14 మంది హౌసింగ్ సిబ్బందిని నియమిస్తూ జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. పిల్లి గుడిసెలు, జంగమ్మెట్, ప్రతాపసింగారం, సాయిచరణ్ కాలనీ, కమలానగర్, కొల్లూరు-1, గాంధీనగర్, జై భవానీనగర్, తిమ్మాయిగూడ, నార్సింగి, బండ్లగూడ, డి.పోచంపల్లి-2, బాచుపల్లిలో నిర్వాసితులకు రెండు పడకల గదుల ఇళ్లను కేటాయిస్తున్నట్లు ఆమ్రపాలి వెల్లడించారు.

## సుమారు 12గంటల నుంచి ఈడీ సోదాలు లగ్జరీ వాచ్‌ల కొనుగోలు వ్యవహారం



లగ్జరీ వాచ్‌ల కొనుగోలు కోసం క్రిప్టో, హవాలా మార్గంలో లావాదేవీలు జరిపారనే అభియోగంతో ఈడీ సోదాలు నిర్వహిస్తోంది. ఫిబ్రవరి 5న సింగపూర్ నుంచి ఖరీదైన వాచ్‌లు తెప్పించారని, ఇందుకు సుంకం చెల్లించలేదని, చెన్నై కస్టమ్స్ అధికారులు అతని కుమారుడు హర్షారెడ్డికి నోటీసులు జారీ చేశారు. సింగపూర్ నుంచి చెన్నై పోర్టుకు వాచ్‌లు వచ్చినట్లు కస్టమ్స్ అధికారులు తెలిపారు.అలోకం నవీన్ కుమార్ మధ్యవర్తిగా సింగపూర్‌కి చెందిన ఫహెర్దీన్ ముబీన్ నుంచి హర్షరెడ్డి వాచ్‌లు కొనుగోలు చేసినట్లు కస్టమ్స్ గుర్తించింది. విచారణలో అలోకం నవీన్ కుమార్ రూ. 100 కోట్ల స్మగ్లింగ్ చేసినట్లు కస్టమ్స్ అధికారులు గుర్తించారు. దీనిపై ఇటీవల చెన్నై కస్టమ్స్ అధికారులు హైదరాబాద్, ఖమ్మంలో సోదాలు చేసింది. ఈ వ్యవహారంపై మరో కేసు నమోదు చేసిన ఈడీ దర్యాప్తు చేస్తోంది.మనీలాండరింగ్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. దర్యాప్తులో భాగంగా నగరంలో మొత్తం 5 చోట్ల ఉదయం నుంచి సోదాలు చేపట్టింది. ఉదయం 5గంటల నుంచి మంత్రి పొంగులేటి నివాసం, అతని ఫామ్‌హౌస్, జూబ్లీహిల్స్‌లోని కుమార్తె నివాసం, కార్యాలయాలు సహా మొత్తం 5 చోట్ల ఏక కాలంలో ఈడీ సోదాలు చేస్తోంది. సీఆర్‌పీఎఫ్ సిబ్బంది భద్రతతో సోదాలు కొనసాగుతున్నాయి.సోదాలపై కాంగ్రెస్ విమర్శలు : మరోవైపు ఈడీ సోదాలపై కాంగ్రెస్ మండిపడింది. బీజేపీ చేస్తున్న కుట్రలో భాగంగానే పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంటిపై ఈడీ దాడులు చేస్తోందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నాయకులను భయపెట్టడానికి, మానసిక స్థైర్యాన్ని దెబ్బ కొట్టడానికి చేస్తున్న కుట్రని ఆయన విమర్శించారు. సోనియా గాంధీని, రాహుల్ గాంధీని కూడా భయపెట్టడానికి నిరంతరం ఈడీ దాడులు చేస్తున్నారని తెలిపారు.కర్ణాటకలో డీకే శివకుమార్‌పై కూడా దాడి జరిగిందని తెలిపారు. దీని వల్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చిన నష్టం ఏమి లేదని, బీజేపీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఎలాంటి చెడ్డ పేరు లేకుండా మంచి వ్యాపారవేత్తగా పేరున్న పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై దాడులను తీవ్రంగా ఖండించారు. అన్ని రాష్ట్రాలలో ఆర్థికంగా బలపడిన కాంగ్రెస్ నాయకులు, ప్రతిపక్ష నాయకులపై దాడులు జరుగుతున్నాయని, ఇది బీజేపీ మార్క్ రాజకీయానికి పరాకాష్ట అని విమర్శించారు.

## ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే లైసెన్సుల రద్దు,,,,

ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ప్రభుత్వం, పోలీసులు చెబుతున్నా... వాహనదారులు మాత్రం పెడచెవిన పెడుతున్నారు. రూల్స్‌తో సంబంధం లేకుండా అడ్డదిడ్డంగా, నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణం అవుతున్నారు.తెలగాణలో సగటున రోజుకు 20 మంది వరకు రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నట్లు గణంకాలు చెబుతున్నాయి. ఇందులో చాలా వరకు నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడపటం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ సర్కార్ రోడ్డు నిబంధనల పట్ల కఠినంగా వ్యవహరించాలని డిసైడ్ అయింది. నిబంధనలు పాటించని వాహనదారుల లైసెన్స్‌లు రద్దు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రవాణా శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

## నేను నిద్రపోను.. సీఎంను నిద్రపోనివ్వను



**శాసనసభ / హైదరాబాద్:** నూటికి నూరు శాతం రైతు రుణ మాఫీ పూర్తయ్యే వరకూ తాను నిద్రపోనని, సీఎం రేవంత్‌రెడ్డిని నిద్రపోనివ్వనని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు తేల్చిచెప్పారు. అవసరమైతే రేవంత్‌రెడ్డి గుండెల్లో నిద్రపోతానని వ్యాఖ్యానించారు. సిద్దిపేట జిల్లాలోని నంగునూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం నిర్వహించిన రైతు ధర్నాకు ఆయన హాజరయ్యారు. రుణమాఫీ అందని రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చి తమ కష్టాలను చెప్పుకున్నారు. ఈ సందర్భంగా హరీశ్ మాట్లాడుతూ రుణాలు పొందిన వారిలో చాలా మందికి మాఫీ కాలేదనడానికి ఈ ధర్నాకు వచ్చిన రైతులే నిదర్శనమన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకుంటే రుణ మాఫీ అందని రైతులతో కలిసి సచివాలయాన్ని ముట్టడిస్తానని ప్రకటించారు. మరోవైపు.. వానాకాలం సీజన్ పంటలు చేతికొచ్చే సమయం వచ్చినా.. రైతు భరోసా డబ్బులు విడుదల చేయలేదని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు అన్ని పంటలకు బోనస్ ఇస్తామన్న రేవంత్‌రెడ్డి.. ఇప్పుడేమో సన్న వడ్లకు మాత్రమే ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. సన్నాల బోనస్ కూడా పెద్ద బోగస్సే అని స్పష్టం చేశారు. ఇచ్చిన హామీలన్ని ఎగ్గొట్టడమే రేవంత్ పాలసీ అని దుయ్యబట్టారు. రేవంత్‌రెడ్డి తన ఇంటి పేరును ఎనుములకు బదులు ఎగవేతలగా మార్చుకోవాలని సూచించారు.

## చిట్టీ... అవి రాత్రికి రాత్రే పుట్టుకు వచ్చాయా?: కేటీఆర్



బీఆర్ఎస్ హయాంలో డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించలేదని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని, మరి మూసీ నది సాక్షిగా హైదరాబాద్‌లో లక్ష డబుల్ బెడ్‌రూం ఇళ్లు రాత్రికి రాత్రే పుట్టుకు వచ్చాయా చిట్టీ...! అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించామన్నారు. తాము నిర్మిస్తే మీరు కూల్చేస్తున్నారని విమర్శించారు. తమది నిర్మాణమైతే... మీది విధ్వంసమని మండిపడ్డారు. లక్షల నిర్మాణాలు మావి అయితే... లక్షల కూల్చివేతలు మీవని ధ్వజమెత్తారు. మూసీ నది సాక్షిగా మహానగరంలో కేసీఆర్ లక్ష డబుల్ బెడ్‌రూం ఇళ్ళు ఇవేనని ఫోటోలను పోస్ట్ చేశారు. కాంగ్రెస్ విష ప్రచారాలు, అబద్ధాలు చెబుతున్నారనడానికి ఇది మరో సాక్ష్యమన్నారు. తాము డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టలేదని మభ్యపెట్టారని, మరి లక్ష ఇళ్లు ఎలా వచ్చాయో చెప్పాలన్నారు.కాంగ్రెస్ పాలనలో మీ అధికారులే మీ టేబుల్ ముందు పెట్టిన ఇళ్ల లెక్కలు చూసి మతిపోతోందా? అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ నిజం... ఆయన హామీలు నిజం... ఆయన మాట నిజమని తెలిసి మింగుడు పడటం లేదా? అన్నారు.మీ జూటా మాటలు, కుట్రలకు... మీ దిమాక్ తక్కువ పనుల డ్యామేజ్ కంట్రోల్‌కు ఈరోజు కేసీఆర్ గారి నిర్మాణాలే దిక్కయ్యాయన్నారు. కేసీఆర్ లక్ష డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాలు నిజం... కేటాయింపులు నిజమే అన్నారు. మీ నాలుకలు తాటి మట్టలు కాకుంటే మరోసారి అబద్ధాలు మాట్లాడవద్దని హితవు పలికారు.

## కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఆయన కుటుంబంపై కేసు..!



మోసం, పత్రాలను ఫోర్జరీ చేయడం, ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించేందుకు కుట్ర పన్నడం, ప్రభుత్వ ఆస్తులను చట్టవిరుద్ధంగా స్వాధీనపరచుకోవడం వంటి ఆరోపణలు ఉన్నాయి.ఐదెకరాల భూమి కేసులో స్కామ్ ఆరోపణల్లో ఒకటి ప్రభుత్వ ఆస్తుల అక్రమ క్లియరెన్స్‌కు సంబంధించినది. అనుమానాస్పద పరిస్థితుల్లో సిద్ధార్థ విహార్ ట్రస్టుకు ఐదు ఎకరాల భూమిని కేటాయించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఖర్గే, మంత్రి ప్రియాంక్ ఎం. ఖర్గే, రాహుల్ ఎం. ఖర్గే, రాధాబాయి ఎం. ఖర్గే, రాధాకృష్ణ, మంత్రి ఎం.బి. పాటిల్, అధికారి డాక్టర్ ఎస్. సెల్వకుమార్ పేర్లను ఫిర్యాదులో పేర్కొన్నారు.బిజెపి నాయకుడు తన వాదనలకు మద్దతుగా 394 పేజీల పత్రాలను సాక్ష్యంగా సమర్పించారు. ఫిర్యాదు ప్రకారం.. రెండు వేర్వేరు ప్రభుత్వ సంస్థలు సిద్ధార్థ విహార్ ట్రస్ట్‌కు ఆస్తులను కేటాయించాయి. 2014లో బెంగళూరులోని వ స్టేజ్‌లోని 8,002 చ.మీటర్ (86,133 చ.అ.) ప్లాట్, సైట్ నంబర్ 05, బెంగళూరు డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా కేటాయించబడింది. అదనంగా 2024 మే 30న బగలూరులోని హైటెక్ డిఫెన్స్ మరియు ఏరోస్పేస్ పార్క్ యొక్క హార్డ్‌వేర్ సెక్టార్‌లోని ఐదు ఎకరాల భూమిని రాహుల్ ఎం ఖర్గేకు కర్ణాటక ఇండస్ట్రియల్ ఏరియాస్ డెవలప్‌మెంట్ బోర్డ్ కేటాయించింది. ఈ భూకేటాయింపులు సక్రమంగా ఆమోదించబడలేదని.. ఫిర్యాదులో పేర్కొన్న వారి చర్యలపై సమగ్ర విచారణ జరపాలని రమేష్ కోరారు.

## ఆప్‌కు షాక్.. ఎంసీడీ స్టాండింగ్ కమిటీ సీటు బీజేపీ కైవసం



ఆప్ అధిష్ఠానం నిర్ణయం మేరకు ఆ పార్టీ కౌన్సిలర్లు ఈ ఎన్నికలను బహిష్కరించారు. ఇక తొమ్మిది మంది కౌన్సిలర్లు ఉన్న కాంగ్రెస్ సైతం ఓటింగ్‌కి దూరంగా ఉంది. దీంతో పోటీ లేకుండానే బీజేపీ అభ్యర్థి గెలుపొందారు. అడిషనల్ కమిషనర్ జితేంద్ర యాదవ్ ఈ ఎన్నికల ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించారు.బీజేపీ నేత కమల్‌జిత్ షెరావత్ వెస్ట్ ఢిల్లీ ఎంపీగా ఎన్నిక అయ్యారు. దీంతో ఎంసీడీ స్టాండింగ్ కమిటీ సభ్యుని పదవికి ఖాళీ ఏర్పడింది. గత గురువారం జరిగిన ఎంసీడీ సమావేశంలో ఎంసీడీ స్టాండిగ్ కమిటీ ఎన్నికను అక్టోబర్ 5వ తేదీకి మేయర్ షెల్లీ ఒబెరాయ్ వాయిదా వేశారు. అయితే లెఫ్టినెంట్ గవర్నర్ ఈ వాయిదాను తోసిపుచ్చుతూ శుక్రవారం ఒంటిగంటకు ఎన్నికలు నిర్వహించాలంటూ ఎంసీడీ కమిషనర్‌ను ఆదేశించారు. దీంతో మున్సిపల్ కమిషనర్ గురువారం అర్ధరాత్రి ఆదేశాలు జారీ చేశారు. కమిటీ ఆరో సీటు ఎన్నికకు ప్రిసైడ్ చేయాలని అడిషనల్ మునిసిపల్ కమిషనర్ జితేంద్ర యాదవ్‌ను ఆదేశించారు. అయితే ఇంత స్వల్ప వ్యవధిలో ఎన్నికకు ఆదేశాలివ్వడం చట్టవిరుద్ధమని, షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 5న ఎన్నికలు జరపాలని మేయర్ ఒబెరాయ్ డిమాండ్ చేసారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్‌కు లేఖ రాశారు. అయితే ఎల్జీ ఆదేశాలకే కట్టుబడి స్టాండింగ్ కమిటీ సభ్యుని ఎన్నికను కమిషనర్ చేపట్టడంతో ఓటింగ్‌కు ఆప్ కౌన్సిలర్లు దూరంగా ఉండిపోయారు. తాజా ఎన్నికతో ఎంసీడీలోని 18 మంది సభ్యుల స్టాండింగ్ కమిటీలో బీజేపీ బలం 10కి చేరింది. ఆప్‌కు 8 సీట్ల బలం ఉంది.లెఫ్టినెంట్ గవర్నర్ వీకే.సక్సేనా తీరుపై ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు మండిపడుతున్నారు. 'ప్రజాస్వామ్యంలో మనం జీవిస్తున్నాం.. సభకు ఎప్పుడు 72 గంటలు ఇస్తాం అని చట్టంలో రాసి ఉంది.. ప్రతి కౌన్సిలర్‌కు సమయం కావాలి.. వారి ఉద్దేశాల్లో ఏదో లోపం కనిపిస్తోంది.. ఏదో చేయాలనే కుట్ర కనిపిస్తోంది. అందుకే ఇదంతా చేస్తున్నారు%ా%" అని కేజ్రీవాల్ అన్నారు. న్యాయస్థానంలో సవాల్ చేసేందుకు ఆప్ రెడీ అవుతోంది.

3 SHASANA SABHA TELUGU DAILY

శాసనసభ
తెలుగు దినపత్రిక

శనివారం 28 సెప్టెంబర్ - 2024

## కాంగ్రెస్ ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మిస్తే.. గత ప్రభుత్వం అమ్ముకుంది: మంత్రి పొన్నం



**శాసనసభ /హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీ ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మిస్తే.. గత ప్రభుత్వం రూ.7,380 కోట్లకు అమ్ముకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. భారాస హయాంలో హైదరాబాద్‌పై పెట్టిన ఖర్చు వివరాలపై చర్చకు రావాలని సవాల్ విసిరారు.హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చే ప్రయత్నం చేశారా?అని ప్రశ్నించారు. పదేళ్ల అధికారంలో ఉన్నా వాటర్ లాగింగ్ సెంటర్లు అలాగే ఉన్నాయన్నారు. పాతబస్తీలో మెట్రోరైలు నిర్మాణాన్ని అడ్డుకున్నారని విమర్శించారు. 'మూసీ' నిర్వాసితులకు అన్యాయం చేస్తున్నారన్న ప్రతిపక్షం ఆరోపణలను మంత్రి ఖండించారు.

## హైడ్రా కమిషనర్‌కు తెలంగాణ హైకోర్టు ఆదేశం



**శాసనసభ /హైదరాబాద్ :** హైడ్రామా కమిషనర్ రంగనాథ్‌ను కోర్టుకు హాజరుకావాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. వచ్చే సోమవారం ఉదయం 10:30 గంటలకు హాజరు కావాల్సిందిగా ఆయనకు ఆదేశాలు అందాయి.ఇటీవల అమీన్‌పూర్‌లో హైడ్రా సంస్థ భవనాన్ని కూల్చివేసిన ఘటనపై కోర్టులో ఆందోళనలు వెల్లువెత్తడంతో వ్యాజ్యం ఉన్న భవనాన్ని ఎలా కూల్చివేశారని హైకోర్టు ఆరా తీసింది. హైడ్రా కమిషనర్ వ్యక్తిగతంగా లేదా లిఖితపూర్వకంగా స్పందించాలని కోర్టు ఆదేశించింది. ఈ పరిణామం హైడ్రా చర్యలపై న్యాయస్థానం యొక్క నిశిత పర్యవేక్షణను , చట్ట నియమాన్ని సమర్థించడంలో దాని తీవ్రమైన నిబద్ధతను సూచిస్తుంది. కేసు పెండింగ్‌లో ఉన్నప్పుడు కూల్చివేత ఎలా కొనసాగుతుందని కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. షెడ్యూల్డ్ విచారణ సమయంలో వ్యక్తిగతంగా లేదా వాస్తవంగా వివరణ ఇవ్వాలని కమిషనర్‌కు సూచించబడింది. ఈ చర్య అటువంటి కూల్చివేతలలో అధికారులు అనుసరించే సరైన ప్రోటోకాల్‌ల గురించి ప్రశ్నలను లేవనెత్తింది , కోర్టు ఇప్పుడు పరిస్థితిని వివరంగా అంచనా వేస్తుంది. విచారణ తర్వాత మరిన్ని నవీకరణలు ఆశించబడతాయి.

## వరంగల్ కలెక్టరేట్ ఎదుట ఉద్రిక్తత.. మాజీ సర్పంచుల ఆందోళన..



**శాసనసభ / హైదరాబాద్:** వరంగల్ కలెక్టరేట్ ఎదుట మాజీ సర్పంచుల ఆందోళన చేపట్టారు. వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గానికి చెందిన,7 మండలాల మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా %జు.+.ా% పనుల పెండింగ్ బిల్లును వెంటనే చెల్లించాలని ఆందోళన చేపట్టారు. వరంగల్ కలెక్టర్ కార్యాలయం ఎదుట మాజీ సర్పంచులు బైఠాయించిన ఆందోళన చేపట్టారు. మాజీ సర్పంచులపై రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి నశించాలంటూ నినాదాలు చేస్తూ కలెక్టరేట్ ముట్టడికి ప్రయత్నించారు. దీంతో మాజీ సర్పంచులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో మాజీ సర్పంచులు, పోలీసుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు మాజీ సర్పంచ్ లను అడ్డుకుని సముదాయించారు. అనంతరం మాజీ సర్పంచ్ లు అందరూ కలిసి కలెక్టర్ కు వినతి పత్రం అందచేశారు. తమ పదవీకాలంలో అభివృద్ధి పనులు చేసిన బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ ల వినతి పత్రంపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.

## మా ఇళ్లు కూల్చొద్దు.. గో బ్యాక్!



**శాసనసభ / హైదరాబాద్:** మూసీ సుందరీకరణలో భాగంగా నది పరీవాహక ప్రాంతాల్లో ఉన్న నివాసాలను కూల్చివేయాలని సర్కారు నిర్ణయించడం, ఆ ఇళ్లకు మార్కింగ్ చేస్తుండటంతో బాధితుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.సర్వే కోసం, మార్కింగ్ కోసం వస్తున్న అధికారులను ఎక్కడికక్కడ బాధితులు అడ్డుకుంటున్నారు. 'మా ఇళ్లు కూల్చొద్దు.. గో బ్యాక్' అంటూ ధర్నాలు చేస్తున్నారు. శుక్రవారం మూసీ పరీవాహక ప్రాంతాల్లో మార్కింగ్ చేసేందుకు వచ్చిన అధికారులను బాధితులు అడ్డుకున్నారు. చైతన్యపురి డివిజన్ మూసీ పరీవాహక ప్రాంతంలోని వినాయకనగర్ కాలనీ, న్యూ మారుతినగర్, ఫణిగిరి కాలనీ, లక్ష్మీనర్సింహా కాలనీ, ఇందిరానగర్, గణేశ్‌పురి, ద్వారకాపురం, భవానీనగర్, సత్యనగర్, వెంకటసాయినగర్‌లో శుక్రవారం కూడా జీహెచ్‌ఎంసీ, ఆర్‌అండ్‌బీ, హౌజింగ్, పోలీస్, రెవెన్యూ అధికారులు సర్వే, మార్కింగ్ పనులు చేపట్టారు.ఈ సందర్భంగా స్థానికులకు, అధికారులకు మధ్య తీవ్ర వాగ్వాదం తలెత్తింది. ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నటువంటి ప్రతి ఇంటి వద్దకు వెళ్లి అధికారులు సర్వే చేయడంతోపాటు, మార్కింగ్ పనులు చేపట్టారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు వెళ్లేందుకు ఆసక్తి ఉందా? లేదా? అని ప్రశ్నించి ఆ వివరాలను కూడ నమోదు చేశారు. ఆసక్తి ఉన్నవారిని వెంటనే అక్కడకు తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. ఆసక్తిలేని వారు తమకు ఇష్టం లేదని చెప్పడంతో రెవెన్యూ అధికారులు వారి కళ్లముందే ఆ సర్వే ధరఖాస్తులో ఆసక్తిలేదు (నాట్ విల్లింగ్) అని నమోదు చేశాం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఎట్టకేలకు శాంతించారు. ఈ రాత్రంతా ఫణిగిరి కాలనీ సాయిబాబా దేవాలయంలో బస చేసేందుకు ఈటల సన్నద్ధమవగా, పోలీసులు అప్రమత్తమయ్యారు. రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు, ఎంఘ్యాహ్నం వరకు మాత్రమే మార్కింగ్, సర్వే ప్రక్రియ చేపట్టారు. అయితే చైతన్యమార్కింగ్ చేస్తుండగా ఆందోళనకు గురైన ఓ ఇంటి యజమాని ఇంట్లో ఉనమ కుటుంబమంతా కష్టపడి కూడబెట్టిన డబ్బుతో స్థలం కొనుగోలు చేసి ఇళ్లు కట్టుకున్నాం. ఇంటికి డబ్బు చాలకపోవడంతో ఎస్బీఐ బ్యాంక్‌లో లోన్ తీసుకుని ఇంటిని నిర్మించుకున్నాం. లోన్ తీసుకుని మూడేళ్లు కూడ కాలేదు, ఇప్పుడు మా ఇంటిని కూల్చివేస్తే మా కుటుంబం రోడ్డున పడుతుంది. ఇంట్లోంచి వెళ్లగొట్టే బదులు మా కుటుంబ సభ్యులందరికీ కాస్త విషం ఇవ్వండి.

## వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేసే యోచనలో కేంద్రం!





ఆర్థికంగా నష్టాల్లో ఉన్న రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (వైజాగ్ స్టీల్ ప్లాంట్)ను మరో ప్రభుత్వరంగ సంస్థ స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో విలీనం చేసే అంశాన్ని కేంద్రం పరిశీలిస్తోంది. ప్రస్తుతం విశాఖ స్టీల్ ప్లాంట్ ఆర్థికంగా, నిర్వహణ పరంగా నష్టాలను ఎదుర్కొంటోంది. దీన్ని అధిగమించేందుకు సెయిల్ విలీన అంశాన్ని ఒక ప్రత్యామ్నాయంగా కేంద్రం భావిస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.స్టీల్‌ప్లాంట్‌కు చెందిన భూములను ఎన్ఎండీసీకి విక్రయం, బ్యాంకు రుణాలు వంటి ప్రత్యామ్నాయ అంశాలనూ కేంద్రం పరిగణనలోకి తీసుకున్నట్లు తెలిసింది. ఇటీవల వైజాగ్ స్టీల్ ప్లాంట్ అంశంపై స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాతో కేంద్ర ఉన్నతాధికారులు ఈ మేరకు భేటీ అయ్యారు. "వైజాగ్ స్టీల్ ప్లాంట్ విషయంలో శాశ్వత పరిష్కారం కోసం కేంద్రం ప్రయత్నాలు చేస్తోంది. ప్రస్తుతం ఉక్కు మంత్రిత్వ శాఖ పరిధిలో ఉన్న రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్, సెయిల్‌ను విలీనం చేసే అంశాన్ని కేంద్రం పరిశీలిస్తోంది. ప్లాంట్‌కు రుణాలు అందించడం, పెల్లెట్ ప్లాంట్ కోసం NMDCకి 1,500–2,000 ఎకరాల భూమిని విక్రయించే యోచన కూడా ఉంది" అని సంబంధిత వర్గాలు తెలిపాయి.నష్టాల్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించాలని కేంద్రం గతంలో నిర్ణయం తీసుకుంది. కనీస సామర్థ్యంతో పనిచేస్తుండడమే నష్టాలు పెరిగిపోవడానికి కారణమని కేంద్రం అంచనాకు వచ్చింది. మరోవైపు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు కొన్ని నెలలుగా ఆందోళన చేస్తున్నారు. ఇతర ఉక్కు పరిశ్రమల మాదిరిగా సొంతంగా గనులు లేకపోవడమే విశాఖ స్టీల్‌ప్లాంట్ నష్టాలకు కారణమని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. సెయిల్‌లో విలీనం చేయాలన్న డిమాండ్‌ను కూడా కార్మిక సంఘాలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో స్టీల్ ప్లాంట్ మనుగడ కోసం సెయిల్‌లో విలీన అంశాన్ని కేంద్రం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

## పరస్పర అభివృద్ధిలో పలుపంచుకుందాం. మైన్ ఎక్స్ పో ఇంటర్నేషనల్ సదస్సులో భట్టి విక్రమార్క



**శాసనసభ / హైదరాబాద్:** ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, పునరుత్పాదక విద్యుత్, వస్తు ఉత్పత్తిలో ఎంతో ముందు చూపుతో పురోగమిస్తున్న తెలంగాణ రాష్ట్రం అమెరికన్ కంపెనీల భాగస్వామ్యాన్ని సహకారాన్ని కోరుతోందని, గ్లోబల్ సిటీ హైదరాబాద్ కు పెట్టుబడులతో తరలిరావాలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , ఇంధనశాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు అమెరికన్ కంపెనీలకు పిలుపునిచ్చారు. అమెరికాలోని లాస్ వెగాస్ లో జరుగుతున్న మైన్ ఎక్స్ పో 2024 అంతర్జాతీయ సదస్సులో ఆయన గురువారం నాడు (సెప్టెంబర్ 26) ప్రపంచ వ్యాప్త వ్యాపార దిగ్గజ కంపెనీల ప్రతినిధులు, ప్రముఖ అమెరికన్ కంపెనీల ప్రతినిథుల సమావేశాలలో ఆయన మాట్లాడారు. భారతదేశ ఆర్థిక పురోగతిలో అమెరికన్ కంపెనీలు కీలక పాత్ర పోషించాయని, ముఖ్యంగా తెలంగాణలో దిగ్గజ కంపెనీలైన మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, ఫేస్ బుక్, ఆపిల్ సంస్థలు హైదరాబాద్ ను తమ స్వస్థలంగా భావిస్తూ.. వ్యాపారాలు నిర్వహిస్తున్నాయని తద్వారా హైదరాబాద్ గ్లోబల్ ఐటీ కేంద్రంగా, ఇన్నోవేషన్ హబ్ గా రూపుదిద్దుకున్నదని తెలిపారు. రాష్ట్రప్రభుత్వ వ్యాపార అనుకూల విధానాలు, నైపుణ్యం గల మానవ వనరులు, చక్కని మౌలిక సదుపాయాలు గల హైదరాబాద్ సిటీ పెట్టుబడులకు స్వర్గధామం కానున్నదని కనుక అమెరికన్ కంపెనీల వారు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొంటూ పెట్టుబడులతో తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా హైదరాబాద్ ప్రత్యేకతను వివరిస్తూ ఈ మహానగరం టెక్నాలజీ హబ్ గానే కాకుండా ఫార్మాసిటీ రంగంలో గ్లోబల్ లీడర్ గా ఉంటుందన్నారు. కరోనా విపత్కర సమయంలో డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్, అరబిందో ఫార్మా, బైలాజికల్–ఇ, భారత్ బయోటెక్ వంటి కంపెనీల ఆవిష్కరణలతో "వ్యాక్సిన్ క్యాపిటల్ ఆఫ్ ద వరల్డ్" గా, ఈ నగరం ప్రపంచ ఖ్యాతి గడిచిందన్నారు. ఐటీ అభివృద్ధిలో, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంతో హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ ఆవిష్కరణ జరుగుతోందని, ఇక్కడ ఏ.ఐ. తో నిర్వహించే పరిశ్రమలు, ఏ.ఐ. అభివృద్ధి, స్మార్ట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, గ్రీన్ ఎనర్జీ ఆవిష్కరణలకు పెద్ద పీట వేస్తున్నామని, ఈ విభాగాల్లో ఆసక్తిగల, అనుభవం ఉన్న ప్రపంచవ్యాప్త కంపెనీలకు తెలంగాణ స్వాగతం పలుకుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణలో పెట్టుబడులకు గల అవకాశాలను కూడా వివరించారు. తెలంగాణలో పరిశ్రమల స్థాపనకు అనుకూలంగా ఇంధన , పారిశ్రామిక విధానాలు రూపొందించడం జరిగిందని, కొత్త ఆవిష్కరణలకు, ఆర్థికాభివృద్ధికి ముఖ్యంగా పునరుత్పాదక విద్యుత్ అభివృద్ధికి ఎక్కువ అవకాశాలుంటాయన్నారు.హైదరాబాద్ లో ఇప్పటికే ఉన్న అమెరికన్ కంపెనీలకు ఇక్కడ సానుకూల వాతావరణం, నైపుణ్యం గల మానవ వనరులు, అత్యుత్తమ మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ టెక్నాలజీని వృద్ధి చేయడానికి, నిలకడగల అభివృద్ధికి దోహదం చేసే సొల్యూషన్స్ కు ఎక్కువ అవకాశాలున్నాయన్నారు. హైదరాబాద్ లో నైపుణ్యత గల మానవ వనరులకు కొదవలేదని, పర్యావరణహిత పునరుత్పాదక ఎనర్జీ , గ్రీన్ టెక్నాలజీలకు, సంబంధిత పరిశ్రమలకు అవకాశం మెండుగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి తో పాటు ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండీ ఎన్.బలరామ్, స్పెషల్ సెక్రెటరీ కృష్ణ భాస్కర్ ఇంకా ఇతర అధికారులు పాల్గొన్నారు. మైనెక్స్ 2024 లో గురువారం నాడు (సెప్టెంబర్ 26) ఆయన ఆస్ట్రేలియాకు చెందిన డోపల్ మేర్ కంపెనీ స్టాల్ ను సందర్శించారు. ఈ కంపెనీ రూపొందించిన అత్యాధునిక బొగ్గు , ఓవర్ బర్డెన్ రవాణా బెల్టులను, వాటి పనితీరును పరిశీలించారు. సౌత్ ఆఫ్రికా, స్విజర్లాండ్, గ్యాటిమల వంటి దేశాలలో తమ కంపెనీ బెల్టులతో జరుగుతున్న రవాణా ప్రక్రియను స్టాల్ నిర్వాహకులు వివరించారు.

## ఉన్నఫలంగా నిరాశ్రయులను చేయడం ఎంత వరకు న్యాయం



**శాసనసభ / హైదరాబాద్:** హైడ్రా లక్ష్యం సంచులను కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి సమకూర్చడమే అని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ ఆరోపించారు. ప్రజల దృష్టిమరల్చడానికే రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాను తెరపైకి తెచ్చిందని, ఉన్నఫలంగా నిరాశ్రయులను చేయడం ఎంత వరకు న్యాయమని ఆమె మండిపడ్డారు.హైడ్రా పేరుతో ప్రభుత్వం బెంబేలెత్తిస్తోందని, హైదరాబాద్ అభివృద్ధి ప్రశ్నార్థకంగా మారిందన్నారు డీకే అరుణ. హైదరాబాద్ రావాలంటే పెట్టుబడి దారులు భయపడాల్సిన పరిస్థితి అని, కేసీఆర్ కు మించిన అవినీతిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తోందన్నారు డీకే అరుణ. కాంగ్రెస్ ప్రభుత్వ దోపిడీ ప్రజలు గమనిస్తున్నారని, అడ్డగోలుగా టెండర్లు కట్టబెట్టి ప్రాజెక్టులు కేటాయిస్తున్నారని, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నేతలు మాట్లాడిన మాటలు మర్చిపోయారా ? గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వాళ్లే మాట్లాడారు.. గతంలో మాట్లాడింది మర్చిపోయారా ? అని ఆమె ప్రశ్నించారు.అంతేకాకుండా.. నిబంధనలు అందరికీ ఒకేలా ఉండాలని, కొందరికి ఒకలా%ొ% మరికొందరికి ఇంకోలా నిబంధనలు పెడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రజలకు హామీలు ఇచ్చి మభ్యపెట్టి మోసం చేశారని, వక్ఫ్ యాక్ట్ 2024 సవరణ బిల్లుపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ రేపు హైదరాబాద్ కు రాబోతుందన్నారు డీకే అరుణ. వివిధ రాష్ట్రాల్లో కమిటీ ఇప్పటికే పర్యటించింది.. అందులో భాగంగా రేపు హైదరాబాద్ లో కమిటీ పర్యటిస్తోందని, తాజ్ కృష్ణ హోటల్ లో రేపు కమిటీని కలిసి వినతిపత్రాలు ఇవ్వవచ్చున్నారు. వక్ఫ్ సవరణ బిల్లుపై దుష్ప్రచారాలను ఎవరు నమ్మవద్దని, వక్ఫ్ బోర్డులు కొందరి చేతుల్లోనే ఉన్నాయన్నారు. పేద ముస్లింలకు న్యాయం జరగాలనే లక్ష్యంతోనే ఎన్డీఏ ప్రభుత్వం సవరణ బిల్లును ప్రవేశపెట్టిందన్నారు డీకే అరుణ.

## రేషన్ కార్డుల కోసం గాంధీభవన్‌కు రావద్దు



**శాసనసభ / హైదరాబాద్:** రేషన్‌కార్డులు, హెల్త్‌కార్డుల కోసం ప్రజలు 'మంత్రితో ముఖాముఖి' కార్యక్రమానికి రావాల్సిన అవసరంలేదని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.వీటి మంజూరుకు సంబంధించి త్వరలోనే గ్రామాలు, వార్డుల్లో ప్రభుత్వం ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహిస్తుందని చెప్పారు. ఆ సమావేశాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. టీపీసీసీ ఆధ్వర్యంలో గాంధీభవన్‌లో నిర్వహిస్తున్న 'మంత్రితో ముఖాముఖి'లో శుక్రవారం రెండోరోజు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. వివిధ సమస్యలపై కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, ప్రజల నుంచి 320 వరకూ అర్జీలను స్వీకరించారు. ప్రతి ఒక్కరినీ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సంబంధిత శాఖల అధికారులకు ఫోన్ చేసి పరిష్కరించాల్సిందిగా సూచించారు.కాగా, మంత్రినే నేరుగా కలిసి తమ సమస్య చెప్పుకొనే అవకాశం ఉండడంతో ప్రజలు పెద్ద ఎత్తున గాంధీభవన్‌కు వచ్చారు. వీరిలో ఇల్లు, రేషన్‌కార్డు కోసం వచ్చినవారే ఎక్కువ మంది ఉన్నారు. వీరితోపాటు భూసమస్యలపై, ఉద్యోగుల బదిలీలకు సంబంధించి జీవో 317 సమస్యపై, సహారా ఇండియాలో ముదుపరులు తమ సమస్యలపైన పలువురు వినతిపత్రాలు సమర్పించారు. మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి నేతృత్వంలో మల్లన్నసాగర్ ముంపు బాధితులు వచ్చి తమకు న్యాయమైన పరిహారం ఇప్పించాలని మంత్రిని కోరారు. పలువురు దివ్యాంగులు తమకు ఉద్యోగం ఇప్పించాలని వేడుకున్నారు. వచ్చిన దరఖాస్తులను శాఖల వారీగా నమోదు చేసుకున్న గాంధీభవన్ సిబ్బంది.. వాటిని టీపీసీసీ చీఫ్ లెటర్‌తోపాటు సంబంధిత శాఖలకు పంపించారు. కార్యక్రమంలోటీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రతిపక్ష ప్రభుత్వాలున్న చోట బీజేపీ దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తుంది



**శాసనసభ / హైదరాబాద్:** ఈడీ రైడ్స్ పై మంత్రి సీతక్క స్పందించారు. సహచర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసంపై జరిగిన ఈడీ దాడులను మంత్రి సీతక్క ఖండించారు. ప్రతిపక్ష ప్రభుత్వాలున్న చోట బీజేపీ దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తుందని ఆమె ఆరోపించారు.ప్రతిపక్ష ప్రభుత్వాలను లొంగదీసుకునేందుకు ఈడీని వినియోగిస్తుంది బీజేపీ అని ఆమె వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష ప్రభుత్వాలను కులగొట్టడన్నే మొదటి నుంచి బీజేపీ పనిగా పెట్టుకుందని ఆయన వ్యాఖ్యానించారు. గట్టిగా మాట్లాడిన ప్రతిపక్ష ఎంపీల ఇల్ల మీదకు ఈడీని పంపిస్తామని పార్లమెంట్ సాక్షిగానే బిజెపి ఎంపీలు మాట్లాడారని, ఈడి, సీబీఐ లను లను పచ్చిగా బిజెపి దుర్వినియోగిస్తుందని ఆయన పేర్కొన్నారు.తమకు అనుకూలంగా రాజ్యాంగ విరుద్ధంగా దర్యాప్తు సంస్థలను వాడుకుంటుందని, అందులో భాగంగా మా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసం పై ఈడి దాడి జరిగిందన్నారు మంత్రి సీతక్క. బలంగా పనిచేస్తూ, ప్రభుత్వ కార్యక్రమాలను బలంగా ప్రజలకు తీసుకెళుతున్న అన్న కారణంతోనే పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మీద ఈ డీ దాడి చేసిందని, పొంగులేటి నివాసంపై ఈడి దాడిని ఖండిస్తున్నామన్నారు. రాజకీయం ఎదుర్కోవాలి తప్ప ఆర్థికంగా దెబ్బతీసే కార్యక్రమాలు మానుకోవాలని, ప్రతిపక్ష నేతల నైతిక ధైర్యాన్ని దెబ్బతీసే కుట్రలను మోడీ, అమిత్ షా, అదానీలు, అంబానీలు మానుకోవాలన్నారు మంత్రి సీతక్క.

## మూసీ బఫర్ జోన్, FTL ను ఎక్కడ ముట్టుకోలేదు



**శాసనసభ / హైదరాబాద్:** మూసీ బఫర్ జోన్, FTL ను ఎక్కడ ముట్టుకోలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మూసీ ప్రజలకు 10వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లని కేటీఆర్ అనాడు ప్రకటించారని, అధికారంలో ఒకేలా!అధికారం కోల్పోతే మరోలా మేము మాట్లాడమన్నారు. మూసీ రివర్ బెడ్ నివాసాల సర్వే జరుగుతుంది.అక్రమ కట్టడాలు అయినా వాళ్లకు మునరావాసం కల్పిస్తామని ఆయన తెలిపారు. ఎన్నికలకు ముందు రింగ్ రోడ్డు 7వేల కోట్లకు అమ్ముకున్నది గత BRS కాదా! అని ఆయన ప్రశ్నించారు. హైదరాబాద్ కు BRS పదేళ్ల పాలనలో కృష్ణా, గోదావరి నీళ్లు ఒక్క TMC అయినా తెచ్చారా? అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. 2014 వరకు 25 STPలు ఉన్నాయి.గత పదేళ్ళలో చేసింది ఏంటి అంటే శూన్యమని, కాంగ్రెస్ వచ్చినాక మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను డిస్టర్బ్ చేయలేదన్నారు. హైదరాబాద్ నీళ్ళల్లో మునుగుతే పదివేలు BRS కార్యకర్తలు పంచుకొని చేతులు దులుపుకున్నారని, ప్రజలపై కేటీఆర్ కు ప్రేమ ఉంటే నన్ను కలిసి మీ అభిప్రాయం పంచుకోండన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్.అంతేకాకుండా..'రాబోయే రోజుల్లో 5500 కోట్లతో మూసీకి గోదావరి నీళ్లు తెచ్చే ఆలోచన చేస్తున్నాం. ఒళ్లు, నాలుక దగ్గర పెట్టుకొని వాస్తవ విమర్శ చేయాలి..లేదంటే పర్యవసానం తప్పదు!. బీజేపీ BRS పార్టీలు తాన అంటే తందాన అని కలిసి పనిచేస్తున్నాయి. సోషల్ మీడియాలో వ్యక్తిగత విమర్శలు చేస్తే చర్యలు ఉంటాయి.చట్ట ప్రకారం చర్యలు ఉంటాయి. హైదరాబాద్ లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యాఖ్యలు చేస్తున్నారు.' అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

# రాజమౌళి 23 ఏళ్ల ఫ్లాప్ సెంటిమెంట్‌కు ఎన్టీఆర్ బ్రేక్.. కార్తికేయ స్పెషల్ పోస్ట్

దర్శక దిగ్గజం రాజమౌళితో సినిమా చేస్తే చాలు లైఫ్ సెట్ అయినట్లే అని అనుకునే హీరోలు ఎంతమంది ఉన్నారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.రాజమౌళితో సినిమా చేస్తే చాలు ఇండస్ట్రీ హిట్ లేదా బ్లాక్ బస్టర్ హిట్ అని ఖరారు అయిపోతారు. అయితే జక్కన్న సినిమాతో లక్‌తో పాటు బ్యాడ్ లక్ కూడా ఉంది. అయనతో సినిమా చేసిన ఏ హీరో అయిన తన తరువాతి సినిమా అట్టర్ ఫ్లాఫ్ అవుతుందని. ఇది నిజంగా జరిగింది కూడా. ఎన్టీఆర్‌కు స్టూడెంట్ నం1 వంటి బ్లాక్ బస్టర్ ఇవ్వగా.. ఆ తరువాత వచ్చిన ఎన్టీఆర్ సుబ్బు చిత్రం డిజాస్టార్‌గా నిలిచింది. అనంతరం రాజమౌళితో సింహాద్రి తీసి ఇండస్ట్రీ హిట్ అందుకున్నాడు. అయితే ఈ హిట్ సంబరాలు చేసుకునేలోపే ఆంధ్రావాలా సినిమాతో అట్టర్ ఫ్లాఫ్ తెచ్చుకున్నాడు ఎన్టీఆర్. ఇక ఎన్టీఆరే కాకుండా రవితేజ, ప్రభాస్, రామ్ చరణ్‌లు కూడా రాజమౌళితో హిట్ అందుకుని తర్వాతి చిత్రం డిజాస్టార్ అందుకున్నారు.అయితే 23 ఏండ్లుగా వస్తున్న ఈ సెంటిమెంట్‌ను ఎవరు స్టార్ట్ చేశారో అతడే బ్రేక్ చేశాడు. అవును రాజమౌళి 23 ఏళ్ల ఫ్లాప్ సెంటిమెంట్‌ను ఎన్టీఆర్ దేవర సినిమాతో బ్రేక్ చేశాడు. తారక్ నటించిన స్టూడెంట్ నెం.1 సెప్టెంబర్ 27, 2001న విడుదలైంది. ఇప్పుడు దేవర కూడా సెప్టెంబర్ 27నే రిలీజ్ అయింది. దేవర సినిమాకు ఫస్ట్ షో నుంచే పాజిటివ్ టాక్ రావడంతో మూవీ సూపర్ హిట్ అని.. రాజమౌళి 23 ఏళ్ల ఫ్లాప్ సెంటిమెంట్‌ను తారక్ బ్రేక్ చేశాడని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. మరోవైపు రాజమౌళి కొడుకు కార్తికేయ కూడా రాజమౌళి ఫ్లాప్ సెంటిమెంట్‌పై



స్పెషల్ పోస్ట్ పెట్టాడు.ఫైనల్‌గా 23 ఏళ్ల పురాణగాథకు బ్రేక్ పడింది. అదికూడా ఏ వ్యక్తి వలన ఏ రోజు అయితే స్టార్ట్ అయ్యిందో అదే వ్యక్తి మళ్లీ అదే రోజున బద్దలుగొట్టాడు. చిన్నప్పుడు నుంచి ఎంతో దగ్గరగా ఆయన ఎదుగుదల, సక్సెస్‌ను చూస్తూ పెరిగాను. ఇప్పుడు ఆయన చేసిన అద్భుతాలను చూస్తున్నాను. తెలుగు సినిమాకు ఆయన చేస్తున్న కృషిని చూస్తూ ఉన్నాను. నాకు అస్సలు మాటలు రావడం లేదు. ఫ్యాన్స్ అందరు సెలబ్రేట్ చేసుకోవడానికి ఆయన ఇచ్చిన పెద్ద గిఫ్ట్ ఇది. దేవర ది బిగ్గెస్ట్ మాస్ సెలెబ్రేషన్స్ ఇన్ సినిమా. ఇక ఇప్పుడు మ్యాడ్‌నెస్ కూడా మాట్లాడుతుంది. ఆల్ హెయిల్ ది టైగర్ అంటూ కార్తికేయ ఎక్స్ వేదికగా రాసుకోచ్చాడు.

# ఓటీటీలో 'అలనాటి రామచంద్రుడు'.. వారిద్దరికీ ఫస్ట్ సినిమానే



యంగ్ అండ్ ట్యాలెంటెడ్ కృష్ణ వంశీ హీరోగా పరిచయం అయిన సరికొత్త ప్రేమకథా చిత్రం 'అలనాటి రామచంద్రుడు'. మోక్ష హీరోయిన్‌గా నటించారు. ఈ మూవీతో వీరిద్దరూ టాలీవుడ్ లోకి అడుగుపెట్టారు.ఎలాంటి ముందస్తు ప్రకటన లేకుండానే ఈ సినిమా ఓటీటీలోకి వచ్చేసింది. చిలుకూరి ఆకాష్ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని హైనివా క్రియేషన్స్ బ్యానర్ పై హైమావతి, శ్రీరామ్ జడపోలు నిర్మించారు.' అలనాటి రామచంద్రుడు' సినిమా ఆగష్టు 2 విడుదలైంది. అయితే, బాక్సాఫీస్ వద్ద పెద్దగా మెప్పించలేదు. సుమారు రెండు నెలల తర్వాత అమెజాన్ ప్రైమ్‌లో ఈ సినిమా సడెన్‌గా స్ట్రీమింగ్ అవుతుంది. ఈ చిత్రంలో బ్రహ్మాజీ, కేశవ్ దీపక్, వెంకటేష్ కాకుమాను కీలక పాత్రల్లో కనిపించారు.కథేంటంటే..సిద్ధు(కృష్ణ వంశీ) ఇంట్రోవర్ట్. చిన్నప్పటి నుంచి ఇతరులో మాట్లాడాలన్నా..స్టేజ్‌పై స్పీచ్ ఇవ్వాలన్నా చాలా భయం. ధరణి(మోక్ష) ఎక్స్‌ట్రావర్ట్. ఒంటరిగా ఉన్నా..తనచుట్టు నలుగురు పోగయ్యేలా చేసే రకం. ఇద్దరిది ఒకే కాలేజీ. తనకు పూర్తి భిన్నంగా ఉన్న ధరణి అంటే సిద్ధుకి చాలా ఇష్టం. కానీ ఆ విషయాన్ని ఆమెకు చెప్పలేక..తన మెమెరీస్‌ని రికార్డు చేసి క్యాసెట్ల రూపంలో దాచుకుంటాడు. దరణితో స్నేహం ఏర్పడినా తన ప్రేమ విషయాన్ని చెప్పడానికి భయపడిపోతాడు. ఓ రోజు ధైర్యం చేసి తన ప్రేమ విషయాన్ని చెప్పాలను కుంటాడు.అంతలోనే ధరణికి బాయ్‌ఫ్రెండ్ ఉన్నాడని..అతని పేరు విక్రమ్(సుప్రజ్) అని తెలుస్తుంది. ఆ తర్వాత సిద్ధు ఏం చేశాడు? అసలు ధరణికి విక్రమ్ ఎలా పరిచయం అయ్యాడు? విక్రమ్‌తో కలిసి మనాలి వెళ్లాలనుకున్న దరణి..ఒంటరిగానే ఎందుకు వెళ్లాల్సి వచ్చింది? సిద్ధు మనాలి ఎందుకు వెళ్లాడు? ధరణి గతం మర్చిపోవడానికి గల కారణం ఏంటి? అసలు సిద్ధు తన ప్రేమ విషయాన్ని ధరణికి చెప్పాడా?లేదా? చివరకు సిద్ధు, ధరణిలు ఎలా కలిశారు? అనేదే మిగతా కథ.

# ప్రకాశ్ రాజ్ నాకు మంచి మిత్రుడు : డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి పవన్‌కల్యాణ్, టాలీవుడ్ నటుడు ప్రకాశ్ రాజ్‌ల మధ్య డైలాగ్ వార్ సినీ, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే.తిరుపతి శ్రీవారి లడ్డూ ప్రసాదం వివాదం నేపథ్యంలో ఈ ఇద్దరు యాక్టర్లు ఎవరి స్టైల్‌లో వాళ్లు పంచ్ వేస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నారు. తన పోస్ట్‌ను పవన్ కళ్యాణ్ తప్పుగా అర్థం చేసుకున్నాడని ప్రకాశ్ రాజ్ వీడియో పెట్టిన విషయం తెలిసిందే. దీనిపై తాజాగా పవన్ కళ్యాణ్ స్పందించాడు. ప్రకాశ్ రాజ్ నాకు శత్రువు కాదు మిత్రుడే అంటూ చేప్పుకోచ్చాడు.వ్యక్తిగతంగా ప్రకాశ్‌రాజ్ అంటే నాకు చాలా ఇష్టమని.. నాకు మంచి స్నేహితుడు కూడా. రాజకీయంగా మాకు భిన్నాభిప్రాయాలు ఉండవచ్చు కానీ ఒకరిపట్ల ఒకరికి గౌరవం ఉంది. నటుడిగా ఆయన్ని గౌరవిస్తా. ఆయనతో కలిసి వర్క్ చేయడం నాకెంతో ఇష్టం. అయితే తిరుమల లడ్డూ విషయంలో ప్రకాశ్ రాజ్ స్పందిచాల్సిన అవసరం లేదు. ముఖ్యంగా (దిల్లీలో మీ స్నేహితులంటూ) ఆయన ఆవిధంగా కామెంట్ చేయాల్సిన అవసరం లేదు. ఈ విషయంలో భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి అందుకే దోషులకు శిక్ష పడాలనే ఉద్దేశంతో పోస్ట్ పెట్టా. ఆయన పోస్ట్ నేను తప్పుగా అర్థం చేసుకోలేదు. ఆయన ఉద్దేశం నాకు అర్థమైంది అంటూ పవన్ చెప్పుకోచ్చాడు.

# ఓటీటీలోకి వచ్చేసిన 'స్త్రీ–2'.. స్ట్రీమింగ్ ఎందులో అంటే..

స్త్రీ సినిమాకు సీక్వెల్‌గా వచ్చిన స్త్రీ–2 ఎంతటి విజయాన్ని దక్కించుకుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. చిన్న సినిమాగా వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించింది.ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విడుదలైన ఈ సినిమా ఇండియన్ బాక్సాఫీస్ వద్ద సంచలన విషయాన్ని అందుకుంది. ఇదిలా ఉంటే థియేటర్లలో వండర్స్ క్రియేట్ చేసిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి సందడి చేస్తోంది.ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ అయిన అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్త్రీ 2 స్ట్రీమింగ్ అవుతోంది. అయితే ప్రస్తుతం అద్దె ప్రాతిపదికన ఈ సినిమాను చూడొచ్చు. అంటే అమెజాన్ ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్ ఉన్నా స్త్రీ 2 మూవీ చూడాలంటే ప్రత్యేకంగా డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. కొన్ని రోజుల తర్వాత మళ్లీ అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చే అవకాశాలు ఉన్నాయి. మరి థియేటర్లలో మంచి విజయాన్ని అందుకున్న ఈ సినిమా ఓటీటీలో ఎలాంటి వండర్స్ క్రియేట్ చేస్తుందో చూడాలి.ఇదిలా ఉంటే స్త్రీ 2 మూవీకి అమర్ కౌశిక్ దర్శకత్వం వహించగా బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధా కపూర్, రాజ్ కుమార్ రావు కీలక పాత్రల్లో నటించారు. ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామిని సృష్టించింది. కేవలం 39 రోజుల్లోనే ఈ సినిమా రూ.604.22 కోట్లకు పైగా నెట్ వసూళ్లు రాబట్టిన ఈ మూవీ రూ.713 కోట్ల గ్రాస్ వసూళ్లు రాబట్టింది.కథేంటంటే..స్త్రీ 2 సినిమా కథ విషయానికొస్తే.. చందేరీ గ్రామంలో స్త్రీ సమస్య తొలగిందని అందరూ ఊపిరి పీల్చుకుంటారు. కానీ అంతలోనే అదే గ్రామంలో సర్కటతో కొత్త సమస్య మొదలవుతుంది. గ్రామంలో మోడ్రన్ గా ఉండే అమ్మాయిలను ఇబ్బందులు పెడుతుంటాడు సర్కట. అలాగే కొందరు అమ్మాయి కనిపించకుండా పోతారు. ఈ సమస్య పరిష్కారానికి శ్రద్ధాకపూర్‌తో పాటు కొందరు స్త్రీ అనే దయ్యం సాయం తీసుకుంటారు. అయితే ఊరు వదిలి వెళ్లిన దెయ్యం తిరిగి వచ్చిందా.? చివరికి ఏం జరిగింది అన్న విషయాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే.





# 'సూర్య 44' కోసం తన భాగాన్ని పూర్తి చేసిన పూజా హెగ్డే

కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో కోలీవుడ్ నటుడు సూర్య తన రాబోయే చిత్రం సూర్య 44 (తాత్కాలిక టైటిల్) సినిమాని ప్రకటించిన సంగతి అందరికి తెలిసిందే.ఈ చిత్రంలో సూర్య కి జోడిగా పూజ హెగ్డే నటిస్తుంది. ఈ సినిమాలో నటి శ్రియా శరణ్ ప్రత్యేక పాటలో కనిపించనున్నారు. సాంకేతిక సిబ్బంది కెమెరాను శ్రేయాస్ కృష్ణ మరియు ఎడిటింగ్ షఫీక్ మహమ్మద్ అలీ హ్యాండిల్ చేస్తున్నారు. ప్రొడక్షన్ డిజైన్ టీమ్‌కు జాకీ నేతృత్వం వహిస్తున్నారు.నటి పూజా హెగ్డే ఈ చిత్రం యొక్క తన భాగాలను పూర్తి చేసిందని ఇటీవలి వార్తలు వెల్లడిస్తున్నాయి. ఇది ప్రాజెక్ట్ చుట్టూ పెరుగుతున్న ఉత్సాహాన్ని పెంచుతుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో, పూజా హెగ్డే తన షూటింగ్‌ను ముగించిన సందర్భానికి గుర్తుగా "సూర్య 44" మేకర్స్ ఆమెకు అందించిన సెలబ్రేటరీ కేక్ చిత్రాన్ని పంచుకుంది. అండమాన్, ఊటీ మరియు కేరళ వంటి సుందరమైన ప్రదేశాలలో ఈ సినిమాని చిత్రిస్తున్నారు. జయరామ్, కరుణాకరన్ మరియు జోజు జార్జ్ ఈ సినిమాలో కీలక పాత్రలలో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని స్టోన్ బెంచ్ ఫిలిమ్స్ మరియు 2D ఎంటర్టైన్మెంట్స్ం యుక్తంగా నిర్మిస్తున్నాయి. సంతోష్ నారాయణన్ ఈ చిత్రానికి సంగీతం అందించారు.

# భారత్-బంగ్లా రెండో టెస్టు: వర్షం అడ్డంకి.. ముగిసిన తొలి రోజు ఆట



కాన్పూర్ వేదికగా జరుగుతున్న భారత్ – బంగ్లాదేశ్ రెండో టెస్టు మ్యాచ్‌కు వరుణుడు తొలిరోజు తీవ్ర అంతరాయం కలిగించాడు.మైదానం చిత్తడిగా ఉండటంతో మ్యాచ్ దాదాపు గంట ఆలస్యంగా ప్రారంభమైంది. లంచ్ విరామం తర్వాత కొంతసేపు మ్యాచ్ జరగ్గా.. మళ్లీ వర్షం వచ్చింది. ఎంతకీ తగ్గకపోవడంతో తొలి రోజు ఆటను ముగిస్తున్నట్లు ప్రకటించారు. మొదటి రోజు కేవలం 35 ఓవర్ల ఆట మాత్రమే జరిగింది. ప్రస్తుతం బంగ్లా స్కోరు మూడు వికెట్ల నష్టానికి 107 పరుగులుగా ఉంది.కాన్పూర్‌లో నిన్న రాత్రి నుంచి వర్షం కురుస్తుండటంతో మైదానం చిత్తడిగా మారింది. దీంతో షెడ్యూల్ ప్రకారం ఉదయం 9 గంటలకు వేయాల్సిన టాస్‌ను 10గంటలకు వేశారు. ఉదయం 10.30 గంటలకు మ్యాచ్ ప్రారంభమైంది. నెమ్మదిగా ఇన్నింగ్స్‌ను ఆరంభించిన బంగ్లా జట్టును యువ బౌలర్ ఆకాశ్‌దీప్ బోల్తా కొట్టించాడు. ఓపెనర్లు షద్మాన్ ఇస్లామ్ (24), జకీర్ హసన్ (0)ను ఔట్ చేశాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ నజ్ముల్ శాంటో, మొమినల్ హక్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టే ప్రయత్నం చేశారు. లంచ్ విరామానికి బంగ్లా స్కోరు 74/2గా ఉంది.ఆటగాళ్లు లంచ్ బ్రేక్‌కు వెళ్లే సమయంలో మళ్లీ చినుకులు ప్రారంభమయ్యాయి. దీంతో పిచ్‌తోపాటు మైదానాన్ని గ్రౌండ్ సిబ్బంది కవర్లతో కప్పేశారు. వర్షం ఆగిపోవడంతో 15 నిమిషాలు ఆలస్యంగా రెండో సెషన్ ప్రారంభమైంది. 29వ ఓవర్‌లో అశ్విన్ బౌలింగ్‌కు కెప్టెన్ శాంటో ఎల్బీగా దొరికిపోయాడు. గంట తర్వాత మళ్లీ వర్షం అందుకోవడంతో ఆటను నిలిపివేయాల్సి వచ్చింది. మ్యాచ్‌ను కొనసాగించే పరిస్థితి లేకపోవడంతో తొలి రోజు ఆటను ముగిస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. ప్రస్తుతం క్రీజులో ముష్ఫికర్ రహీమ్ (6లి), మొమినల్ హక్ (40లి) ఉన్నారు. భారత బౌలర్లలో ఆకాశ్ దీప్ రెండు వికెట్లు పడగొట్టగా.. అశ్విన్ ఒక వికెట్ తీశాడు.కుంబ్లేను దాటిన అశ్విన్ ఇదిలా ఉండగా.. ఈ మ్యాచ్‌లో సీనియర్ స్పిన్నర్ అశ్విన్ సరికొత్త రికార్డు సాధించాడు. ఆసియాలో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా నిలిచాడు. ఇప్పటివరకు మాజీ ఆటగాడు అనిల్ కుంబ్లే (419 వికెట్లు) పేరు మీద ఉన్న ఈ రికార్డును అధిగమించాడు. తాజాగా బంగ్లా కెప్టెన్ శాంటో వికెట్‌తో కలిపి ఆసియా పిచ్‌లపై అశ్విన్ 420 వికెట్లు పడగొట్టాడు. మొత్తంగా ఆసియాలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. అతడి కంటే ముందు శ్రీలంక మాజీ ఆటగాడు ముత్తయ్య మురళీధరన్ 612 వికెట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.

# గంభీర్ రియల్ క్యారెక్టర్ ఇంకా బయటకు రాలేదు.. అప్పుడేగా తెలిసేది: తమీమ్ ఇక్బాల్



రెండు నెలల కిందట భారత జట్టు ప్రధాన కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన గౌతమ్ గంభీర్‌కు తొలి పర్యటనలో మిశ్రమ ఫలితాలు వచ్చాయి. శ్రీలంకపై టీ20 సిరీస్‌ను గెలిచిన టీమ్‌ఇండియా..వన్డే సిరీస్‌ను కోల్పోయింది. ఇప్పుడు బంగ్లాదేశ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో భారత్ 1–0 ఆధిక్యంలో ఉంది. కాన్పూర్ వేదికగా రెండో మ్యాచ్ కొనసాగుతోంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో విజేతగా నిలవడంపైనే కోచ్ గంభీర్ దృష్టిసారించినట్లు తెలుస్తోంది. అందుకే, బంగ్లాతో సిరీస్ అయినా సరే సీనియర్లను బరిలోకి దించాడు. ఈ క్రమంలో బంగ్లా మాజీ క్రికెటర్ తమీమ్ ఇక్బాల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ప్రస్తుతం అతడు టెస్టు సిరీస్‌లో కామెంటేటర్‌గా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. భారత మాజీ వికెట్ కీపర్ పార్థివ్ పటేల్‌తో సంభాషణ సందర్భంగా తమీమ్ భారత ఆటగాళ్లను సున్నితంగా హెచ్చరించాడు. గంభీర్‌లోని అసలైన క్యారెక్టర్ ఇంకా బయటకు రాలేదని వెల్లడించాడు.ఓటములు ఎదురైనప్పుడు.."విజయాలు సాధిస్తూ ఉంటే రియల్ క్యారెక్టర్ ఏంటో తెలుసుకోవడం కష్టం. ఎప్పుడైతే ఒక సిరీస్ లేదా ప్రధాన మ్యాచ్‌ను కోల్పోతామో.. అప్పుడు మన నైజం ఏంటనేది వెల్లడవుతుంది. గౌతమ్ గంభీర్ సత్తా ఏంటో మనందరికీ తెలుసు. ఇప్పుడే అతడి కోచింగ్‌పై ఓ అభిప్రాయానికి రావడం సరైంది కాదు. భారత్‌కు ఓ మ్యాచ్‌లో ఫలితం ప్రతికూలంగా వచ్చినప్పుడు అతడి రియాక్షన్ ఎలా ఉంటుందో చూడాలి. అప్పటి వరకు క్యారెక్టర్‌పై అనవసరమైన కామెంట్లు చేయడం తగదు" అని తమీమ్ వ్యాఖ్యానించాడు.గెలవడమే ముఖ్యం: పార్థివ్ "రవిశాస్త్రి, రాహుల్ ద్రవిడ్ కోచింగ్‌లో భారత జట్టు అత్యంత విజయవంతంగా దూసుకుపోయింది. ఇప్పుడు దానిని కొనసాగించాల్సిన బాధ్యత గౌతమ్ గంభీర్‌పై ఉంది. అందుకోసం ఎలాంటి మార్పులు లేకుండా జట్టును నడపించాల్సిన అవసరం ఉంది. అదే సమయంలో తన సొంత మార్గంలో జట్టును ముందుకుతీసుకెళ్లడమూ ముఖ్యమే. డ్రెస్సింగ్ రూమ్‌లో ఆటగాళ్లు చాలా రిలాక్స్‌డ్‌గా ఉన్నారనే కథనాలు మనం వింటూనే ఉన్నాం. టెస్టుల్లో గెలవడమే జట్టు లక్ష్యంగా ఉంది. గంభీర్‌కు తన పాత్రపై స్పష్టత ఉంది. క్రికెటర్లపై అదనపు ఒత్తిడి పెట్టడు" అని పార్థివ్ తెలిపాడు.

# టోక్యో ప్రపంచ ఛాంపియన్‌షిప్‌కి ఫిట్‌గా తిరిగొస్తా: నీరజ్ చోప్రా



టోక్యో ఒలింపిక్స్ (2023)లో స్వర్ణం.. పారిస్ ఒలింపిక్స్(2024)లో రజతం గెలుచుకుని వరుసగా రెండుసార్లు ఒలింపిక్ పతకం అందుకున్న మొదటి భారత అథ్లెట్‌గా రికార్డు సృష్టించాడు జావెలిన్ త్రో స్టార్ నీరజ్ చోప్రా.అయితే పారిస్ ఒలింపిక్స్ సమయంలో గజ్జల్లో గాయం అయినప్పటికీ పట్టు విడవకుండా పోటీపడిన విషయం తెలిసిందే. ఇటీవల బ్రస్సెల్స్‌లో జరిగిన డైమండ్ లీగ్‌లోనూ ఎడమచేతి వేలికి గాయం కారణంగా ఇబ్బందిపడిన నీరజ్ రెండో స్థానానికి పరిమితమయ్యాడు. ఈనేపథ్యంలో స్వదేశానికి తిరిగి వచ్చిన నీరజ్ ఈ విషయం గురించి మాట్లాడాడు. 2025లో జరగనున్న టోక్యో ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పూర్తిగా ఫిట్‌నెస్ సాధించి పోడియం పూర్తి చేస్తానని, ప్రస్తుతం తన ముందున్న పెద్ద లక్ష్యం అదేనని వెల్లడించాడు.'ఇప్పటికి ఈ ఏడాది సీజన్ ముగిసింది. వచ్చే సంవత్సరం జరగనున్న ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పతకం సాధించడమే ప్రస్తుతం నా ముందున్న పెద్ద లక్ష్యం. దానికోసం ఇప్పటినుంచే సన్నాహాలు ప్రారంభిస్తా. అయితే ఈ ప్రపంచ ఛాంపియన్‌షిప్ వచ్చే ఏడాది సెప్టెంబర్ 13 నుంచి 21 వరకు జరగనుంది.ఇదిలాఉండగా, పారిస్ ఒలింపిక్స్ ఫైనల్‌లో నీరజ్ రెండో ప్రయత్నంలో ఈటెను 89.45 మీటర్లు విసిరి రజతం సాధించి రెండో స్థానంలో నిలిచాడు. దాంట్లో పాక్ అథ్లెట్ నదీమ్ అర్షద్ 92.97 మీటర్లు విసిరి స్వర్ణం సాధించాడు. కాగా డైమండ్ లీగ్ ఫైనల్‌లో అత్యుత్తమంగా 87.86 మీటర్ల దూరం ఈటెను విసిరిన నీరజ్ కేవలం ఒక్క సెంటీమీటర్ తేడాతో అగ్రస్థానాన్ని కోల్పోయాడు.

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918

Jai DURGA BHAVANI
BUILDING PLANNERS
T.Satyanarayana
Cell: 93953 85229
86887 83383
HMDA, DTCP,
Layout Approvals,
Building Permissions,
Construction Drawing,
Estimations,
Valuations
RERA Approvals,
All GHMC Works,
We Undertake Building,
Constructions & Development,
Bank Loans
Building Elevation Designs
hmda
GHMC
# K P Towers,Above Telangana State Co-Operative Apex bank,
Brahmanapally road,Ragannaguda,Turkayamijal, Rangareddy-Dist-501510.

తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
|| శనివారం 28 సెప్టెంబర్ - 2024 || పేజీలు : 4

## సమీకృత జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి



**రంగారెడ్డి కలెక్టరేట్, సెప్టెంబర్ 27 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** స్వరాష్ట్రం కోసం తన పదవులను సైతం త్యజించిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయంలో బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు తన పదవిని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. సహకార చట్టంలో అనేక మార్పులను తీసుకువచ్చి సహకార సంఘాల ద్వారా బడుగు, బలహీన వర్గాల బలోపేతానికి కొండా లక్ష్మణ్ బాపూజీ కృషి చేశారని, స్వరాష్ట్రంగా తెలంగాణ వచ్చేవరకు తాను ఎలాంటి పదవులను చేపట్టబోనని ప్రతిజ్ఞ చేశారని, 90 సంవత్సరాల వయసులోను సైతం ఆయన ఎలాంటి భయం లేకుండా రాష్ట్రం కోసం పోరాడారని గుర్తు చేశారు. 109వ జయంతి లో భాగంగా కొండా లక్ష్మణ్ బాపూజీని



స్మరించుకోవడం ఎంతో సంతోషమని అన్నారు. నివాళులర్పిస్తూ కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్రను నేటి యువతి, యువకులకు అందరికి తెలియాలన్నారు. నేటి యువతకు ఆయన పోరాటలు, త్యాగాలను సైతం తెలుకోవడంలో ప్రాధాన్యత చూపాలన్నారు. త్యాగాలకు మరో పేరైన కొండా లక్ష్మణ్ బాపూజీ గురించి అందరికీ తెలియజేయడంతోపాటు ఆనాడు పోరాటాలు చేసిన ఉద్యమకారుల గురించి కూడా తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, ఏఓ సునీల్ నాతాని, బిసి వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ డి.కేషురాం, తెలంగాణ రాష్ట్ర బిసి ఫ్రెంట్ ఛైర్మన్ గొరిగే మల్లేష్ యాదవ్, బిసి ప్రజా సంఘాల నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంజూరైన రోడ్లపై పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష

### కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**చండూరు, సెప్టెంబర్ 27 శాసనసభ న్యూస్ :** మునుగోడు నియోజకవర్గం లోని మునుగోడు, చండూరు, నాంపల్లి, మర్రిగూడెం, ఘట్టుప్పల్ మండలాల లో మంజూరైన పంచాయతీ రాజ్ 26రోడ్ల పనులపై మునుగోడు లోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పనులు ఏ స్టేజిలో ఉన్నాయి, టెండర్ ప్రాసెస్ పూర్తయిన తర్వాత మొదలయ్యాయా లేదా, సంబంధిత కాంట్రాక్టర్లు నిర్దేశించిన సమయంలో పూర్తి చేస్తారా లేదా అనే విషయాలపై చర్చించారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో మాట్లాడి ఈరోడ్లను మంజూరు చేయించానని రోడ్ల నాణ్యత విషయంలో భద్రత విషయంలో రాజీ పడొద్దని



అధికారులకు కాంట్రాక్టర్లకు సూచించారు. రోడ్డు నిర్మాణంలో భాగంగా ప్రమాదపు మూలమలుపులను తొలగించాలన్నారు. ఒకసారి రోడ్డు నిర్మాణాలు జరిగితే దానిపై కొన్ని లక్షల కుటుంబాలు ప్రయాణం చేస్తారని రోడ్ల నిర్మాణము భద్రతగా ఉండాలని అధికారులను కోరారు.

## గట్టుపల్ మండల కేంద్రంలో
## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలు

- తెలంగాణలో ఏదో ఒక జిల్లాకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలి.
- చేనేతలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తా.
- కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.





**చండూరు, సెప్టెంబర్ 27 శాసనసభ న్యూస్ :** నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం గట్టుప్పల్ మండల కేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా శుక్రవారం నాడు కొండ లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన మనుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నా చేతుల మీదుగా విగ్రహ ఆవిష్కరణ జరిగడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. తెలంగాణ కోసం పదవి త్యాగం చేసి, పార్టీలకు అతీతంగా పోరాటం చేసిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని, ఆయనఆలోచనలు, ఆశయాలు, మనం కాపాడుకోవాలన్నారు. 2009 లో తెలంగాణ ఎంపీలమందరం ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమంలో పోరాడుతున్న సమయంలో కొండ లక్ష్మణ్ బాపూజీ ఎంతో ప్రోత్స హించే వారన్నారు. చేనేత కార్మికులు వారి నైపుణ్యంతో ప్రపంచంస్థాయిలో ఆకట్టుకుంటున్నారని, నియోజకవర్గంలో అలాంటి వాళ్ళు చాలా మంది వున్నారని అన్నారు. చేనేత కార్మికుల సమస్యలపై ముఖ్య



మంత్రిదృష్టికి తీసుకు వెళ్తానన్నారు. నా కోసం నా గెలుపు కోసం పని చేసిన ప్రతి ఒక్క చేనేత కార్మికుల్ని నా గుండెల్లో పెట్టుకుంటానని చేనేత కార్మికులు నేసిన చీరలను ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 109 జయంతి వేడుకలు




**చండూర్, సెప్టెంబర్ 27 శాసనసభ న్యూస్ :** చండూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా చిత్రపాటానికి పూలమాలలతో నివాళులర్పించిన చండూర్ మున్సిపల్ ఛైర్ పర్సన్ తోకల వెంకన్న. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్విట్ ఇండియా పోరాటం, గైర్ ముల్కీ ఆందోళన, తెలంగాణ ఉద్యమంలో తమదైన పాత్ర పోషించిన స్వాతంత్ర సమరయోధులు మాజీ మంత్రి, కొండా లక్ష్మణ్ బాపూజి అని, ఆయన సేవలు ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, అన్నేపర్తి శేఖర్, కోడి వెంకన్న, కొండ్రెడ్డి యాదయ్య, చిలుకూరు రాధిక శ్రీనివాస్, అనంత మంగమ్మ గిరిధర్, మున్సిపల్ కమిషనర్ మునీర్ అలి, మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి

## కమిషనర్ అమరేందర్ రెడ్డి.

**తుర్కయంజాల్, సెప్టెంబర్ 27: (శాసనసభ ) :** తెలంగాణ రాష్ట్ర సాధనకు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు మ-రువలేనివని తుర్కయంజాల్ పురపాలక సంఘం కమిషనర్ అమరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పురపాలక సంఘం కార్యాలయంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా కమిషనర్ అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ బీసీల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారన్నారు. మహాత్మగాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడిచిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. సామాజిక న్యాయం, క్రమశిక్షణ, దీక్ష, దృఢసంకల్పం కలిగిన వ్యక్తి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కౌన్సిలర్ అసోసియేషన్



అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోసికే ఐలయ్య, కౌన్సిలర్లు కుంట ఉదయశ్రీ, రేవల్లి హరిత, మేతరి అనురాధ దర్శన్, గుండా భాగ్యమ్మ,మేనేజర్ శ్రీధర్ రెడ్డి,ఆర్. ఓ శ్రీనివాస్,అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లి మండల బంజారా సేవా సంఘం

## నూతన అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం



**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 27 శాసనసభ న్యూస్ :** కొండమల్లేపల్లి బంజారా సేవా సంఘం మండల అధ్యక్షుడుగా రమావాత్ లాలు నాయక్, ప్రధాన కార్యదర్శిగా ఇస్లావత్ సురేష్ నాయక్ లు ఎన్నికైన సందర్భంగా బంజారా సంఘం ఆధ్వర్యంలో ఇద్దరిని శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు రమా వత్ లాలు నాయక్ మాట్లాడుతూ మా మీద నమ్మకంతో అధ్యక్ష కార్యదర్శుల బాధ్యతలు అప్పజెప్పినందుకు బంజారా సంఘం సోదరులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన స్థానిక దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, టీపీసీసీ సభ్యులు, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, మల్లేపల్లి మండల నూతన విద్యాధికారి రమావత్ నాగేశ్వరావు, బంజారా నాయకులు, మండల నాయకులు పలువురు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి ఘన నివాళులు



- కొండ లక్ష్మణ్ బాబుజి సేవలు మరువలేనివి.
- ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి




**ఆదిభట్ల, సెప్టెంబర్ 27 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర సాధనకు తన పదవిని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. మున్సిపాలిటీలో జ్యోతి ప్రజ్వలన చేసి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల బలోపేతానికి కొండా లక్ష్మణ్ బాపూజీ కృషి చేశారని, స్వరాష్ట్రంగా తెలంగాణ వచ్చేవరకు తాను ఎలాంటి పదవులను చేపట్టబోనని ప్రతిజ్ఞ చేశారని, 90 సంవత్సరాల వయ-సులోను సైతం ఆయన ఎలాంటి భయం లేకుండా రాష్ట్రం కోసం పోరాడారని గుర్తు చేశారు. 109వ జయంతి లో భాగంగా కొండా లక్ష్మణ్ బాపూజీని స్మరించుకోవడం ఎంతో సంతోషమని అన్నారు. నివాళులర్పిస్తూ కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్రను నేటి య-ువతి, యువకులకు అందరికి తెలియాలన్నారు. నేటియువతకు ఆయన పోరాటలు, త్యాగాలను సైతం తెలుకోవడంలో ప్రాధాన్యత చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కామండ్ల యాదగిరి, కమిషనర్ బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఘనంగా నివాళులు :

## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**దేవరకొండ సెప్టెంబర్ 27 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ కోసం సర్వస్వం ధారపోసిన త్యాగశీలి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి శుక్రవారం ఆర్ డి వో కార్యాలయం నందు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి చిత్రపటానికి ఎమ్మెల్యే బాలు నాయక్,పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు కొనియాడారు,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని సేవలు చేశారన్నారు,తెలంగాణ కోసం తపించిన బాపూజీ అడుగుజాడల్లో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, ఆయన సేవలు నిరంతరం గుర్తుండాలన్న లక్ష్యంతోనే ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు ప్రభుత్వం నామకరణం చేసిందన్నారు,ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నర్సింహా, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజి ఎంపీపీ జాని యాదవ్, మాజి జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్, సిరందాస్, దేవేందర్ నాయక్,కృష్ణయ్య, కౌన్సిలర్లు జయ ప్రకాష్,చిత్రం ప్రదీప్,పున్నబోయినా సైదులు,నేతల శ్రీను, కొండ్ర మల్లీశ్వరి శ్రీశైలం యాదవ్, పీఏసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బిక్కు నాయక్,యువజన విభాగ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్,కిన్నెర హరికృష్ణ,డిఎస్పీ గిరిబాబు,ఆర్డివో శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## 8 నిమిషాల్లో రూ.84లక్షలు కొట్టేశారు



**ఘట్‌కేసర్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి :** 8 నిమిషాల్లోనే రూ.84 లక్షలు కొట్టేశారు. మేడ్చల్ జిల్లా, పోచారం ఐటీసీ పోలీసుస్టేషన్ పరిధిలో ఈనెల 22 తెల్లవారుజామున రెండు కోట్లనగదు చోరీ జరిగిన విషయం తెలిసిందే.శుక్రవారం 8 మంది నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించి, సీఐ రాజువర్మ వివరాలు వెల్లడించారు. పోచారం ఐటీసీ పోలీసుస్టేషన్ పరిధి మక్తా గ్రామానికి చెందిన బైనగారి నాగభూషణం ఇంట్లో ఈనెల 22న చోరీ జరిగింది. బాధితుడి ఫిర్యాదు మేరకు మొదటగా అతనివద్ద పదేళ్లుగా డ్రైవర్‌గా పనిచేస్తున్న రవిని అదుపులోకి తీసుకుని విచారించగా ఏలాంటి ఫలితం లేకపోవడంతో సీసీ పుటేజీలను పరిశీలించారు. రెండు బృందాలుగా ఏర్పడిన పోలీసులు క్లూస్ టీం ఆధారాలు, 350సీసీ పుటేజీలను తనిఖీ చేయగా ప్రధాన నిందితుడైన డ్రైవర్ రవిస్నేహితుడు.పోచారంలోని అన్నానగర్‌కు చెందిన ఠాగూర్ పవన్ కల్యాణ్ సింగ్(27) అదుపులోకి తీసుకోని విచారించగా అసలు విషయం బయటపడింది. పవన్‌కల్యాణ్ స్నేహితులైన జవహర్‌నగర్, బాలాజీనగర్‌కు చెందిన మహ్మద్ ఇర్ఫాన్ అహ్మద్(23), గజపాక పులిబాబు(35), ఫయాజ్(28), నవీన్ కుమార్ (24), ఇజ్రాల దినకర్(23), గండికోట సాయితరుణ్ అలియాస్ లడ్డు(24), మహ్మద్ జహీద్(27), మహంకాళ మహేష(28)లతో కలిసి చోరీకి ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. చోరీకి ముందు రోజు రెక్కీ నిర్వహించి నాగభూషణం రోజువారి కార్యక్రమాలను గమనించారు. మరుసటి రోజు ఆదివారం తెల్లవారుజామున 4గంటలకు ఆటో, బైక్‌పై 9 మంది నిందితులు అతని ఇంటి సమీపంలో కాపుకాశారు. నాగభూషణం నాలుగున్నర సమాయంలో లేచి బయటడోర్‌కు గడియపెట్టి నారపల్లిలోని డైయిరీఫాంకు వెళ్లాడు. ఇంట్లోకి ముగ్గురు వెళ్లగా, మరో ముగ్గురు అతని ఇంటి పరిసరాల్లో, మరో ము గ్గురు ప్రతాపసింగారం చౌరస్తాలో నాగభూషణం రాకకోసం ఎదురుచూస్తున్నారు. ఇంట్లోకి వెళ్లిన ముగ్గురు 8 నిమిషాల్లోనే బ్యాగ్‌లో ఉన్న డబ్బులను తీసుకోని ఆటో,బైక్‌పై వెళ్లారు. బాలాజీనగర్‌లోని మహ్మద్ఇర్ఫాన్ అహ్మద్ ఇంటి సమీపంలోని ఖాళీ స్థలంలో పవన్ కల్యాణ్‌సింగ్, మహ్మద్ఇర్ఫాన్అహ్మద్, జాహిద్‌లు రూ.30 లక్షలు, నవీన్‌కుమార్, పులిబాబు, దినకర్, సాయితరుణ్‌లు రూ.54 లక్షలు పంచుకున్నారు. ఆటో డ్రైవర్ మహేషకు రూ.20 వేలు ఇచ్చి పంపించారు. మరుసటి రోజు రెండు బృందాలుగా ఏర్పడిన నిందితులు గోవాకు వెళ్లే సమయంలో బాలాజీనగర్‌లో 8 మంది నిందితులను అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. ఫయాజ్ పరారీలో ఉండగా, 8 మంది నుంచి రూ.84 లక్షలు, కారు, ఆటో, బైక్‌ను స్వాధీనం చేసుకోని శుక్రవారం రాత్రి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

శాసనసభ

శనివారం 28 సెప్టెంబర్ - 2024

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన
# ఎమ్మెల్యే రాజా గోపాల్ రెడ్డి



**చండూర్, సెప్టెంబర్ 27 శాసనసభ న్యూస్ :** పడమటి తాళ్లకు చెందిన జక్కర్తి స్వామి కుమార్తెకు గుండె ఆపరేషన్ కు ఆర్థిక సహాయం అందజేసిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ముఖ్య అనుచరుడు కోటయ్య గూడెం కు చెందిన మాజీ ఎంపిటిసి గంట సత్యం ముదిరాజు ద్వారా 20,000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, గంట సత్యానికి పాపతండ్రి స్వామి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోరిమి ఓంకారం, ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోడి శ్రీను, మాజీ మండల అధ్యక్షులు పల్లె వెంకన్న, కోటగూడెం సర్పంచ్ మేకల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పోయిన సెల్ ఫోన్ లను బాధితులకు తిరిగి అప్పగించిన
# కొండ మల్లేపల్లి పోలీసులు

### - సీఈఐఆర్ యాప్ ద్వారా సెల్ ఫోన్లు రికవరీ
### - భేష్ కొండమల్లేపల్లి పోలీస్



**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 27 శాసనసభ న్యూస్ :** పోయిన సెల్ ఫోన్ లను బాధితుల ఫిర్యాదులతో రికవరీ చేసి బాధితులకు అప్పగించిన కొండమల్లేపల్లి పోలీసులు. వివరాల్లోకి వెళితే తేది. జనవరి 6 నాడు కొండమల్లేపల్లి నివాసి అయిన అందుగుల నాగరాజు, ఇబ్రహీంపట్నం కు చెందిన కావలి సామా సాయికిరణ్ అనే వ్యక్తి జనవరి 17న కొండమల్లేపల్లి లో తన బంధువుల ఇంటికి వచ్చి తన సెల్ ఫోన్ ని పోగొట్టుకున్నాడు ఇవే కాకుండా తేదీ 15-07-2024 నాడు ఒకేరోజు కొండమల్లేపల్లి నివాసులైన నేతల ఆనందం, రమావత్ నాగేష్, నాంపల్లి, దేవత్ పల్లి గ్రామాలకు చెందిన జగన్మోహన్ రెడ్డి తమ సెల్ ఫోన్లు పోగొట్టుకున్నారు...ఆ విషయంపై పోలీస్ స్టేషన్ కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా తమ సెల్ ఫోన్ వివరాలను రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్య కొత్తగా తీసుకువచ్చిన సి ఈ ఐ ఆర్ అనే యాప్ లో నమోదు చేసి ఆ సెల్ ఫోన్లు వాడుతున్న వారి వద్ద నుండి రికవరీ చేసి బాధితులకు మొత్తం 5 సెల్ ఫోన్ లను శుక్రవారం అప్పగించడమైనది. కొండమల్లేపల్లి పోలీసుల సేవలను సెల్ ఫోన్ల బాధితులు కొనియాడారు.

## తహాసీల్దార్ కార్యాలయంలో
## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



**చింతపల్లి, సెప్టెంబర్ 27 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలు చింతపల్లి తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ రమాకాంత్ శర్మ కొండా బాపూజీ లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి స్వశక్తితో ఎదిగిన మహోన్నత వ్యక్తి ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అన్నారు. స్వాతంత్ర ఉద్యమం నుండి తెలంగాణ ఉద్యమం వరకు ఆయన చూపిన పోరాట పటిమ మరువలేమని తెలంగాణ సమాజానికి ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సునీత, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్ ప్రశాంత్, కార్యాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు.




**తుర్కయంజాల్, సెప్టెంబర్ 27:(శాసన సభ ) :** కొండ లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం తుర్కయంజాల్ కూడలిలో అంబేద్కర్ విగ్రహం వద్ద పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పద్మశాలి నేతలు మాట్లాడుతూ తెలంగాణహోఉద్యమం కోసం తన సొంత ఇంటిని త్రు-ణప్రాయంగా వదిలేసిన ఉద్యమ స్ఫూర్తి కొండా లక్ష్మణ్ బాపూజిది అని అన్నారు. కొండ లక్ష్మణ్ బాపూజీ మూడేళ్ల వయసులోనే తల్లిని కోల్పోయారని, ఎంతో కష్టపడి చదివిహైకి వచ్చారని తెలిపారు. కొండ లక్ష్మణ్ బాపూజీ క్రమశిక్షణ అందరికీ ఆదర్శమని, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో ఉంటే ఏ స్థాయికైనా ఎదుగుతారని కొండా లక్ష్మణ్ బాపూజీ నిరూపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగా రెడ్డి జిల్లా కౌన్సిలర్ అసోసియేషన్ అధ్యక్షురా లు కొత్త కుర్మ మంగమ్మ, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోసికే ఐలయ్య, నాయకులు పుల్ల గుర్రం విజయానంద్ రెడ్డి,పద్మశాలి నేతలు గంజి సంజీవ రాయుడు నేత,జెల్ల పర్వతాలు నేత్ర,కర్నాటి అశోక్ నేత,గంజి వెంకట మల్లికార్జున్ నేత,సంగెపు మార్కండేయ నేత,మాకం రమేష్ నేత్ర,సామల మహేష్ నేత,మునగపాటి సాంబ శివ నేత,కోట పాండు నేత,పున్న హరి శంకర్ నేత,కర్నాటి బక్షమయ్య నేత,గోర్రం శ్రీనయ్య నేత,రంగ రాజశేఖర్ నేత,నారని నర్సింహ నేత,సామల మనోహర్ నేత,గోవు పర్వతాలు నేత, గానుగు యాదగిరి, పున్న శ్రీనివాస్ నేత, రంగ పాండు రంగయ్య నేత, తదితరులు పాల్గొన్నారు.

# రెండు బైకులు ఎదురెదురుగా ఢీ ఇద్దరు వ్యక్తులు దుర్మరణం





**మునుగోడు, సెప్టెంబర్ 27 శాసనసభ న్యూస్ :** ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు అతివేగంగా ఢీ కొనగా బైక్ లు నడుపుతున్న ఇద్దర వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మునుగోడు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం 3:45 గంటలకు మునుగోడు నుండి చొల్లేడు రోడ్డువద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు బైక్‌లు ఎదురుగా వచ్చి ఢీకొన్నాయి, ఇద్దరు బైక్ రైడర్లు రేవల్లి నాగరాజు తండ్రి ముత్తులింగం, వయస్సు 19 మునుగోడు గ్రామం. కీలు కత్తుల ఆంజనేయులు తండ్రి జంగయ్య 23 నర్సిరెడ్డి గూడెం, మర్రిగూడెం మండలం అక్కడికక్కడే మృతి చెందారు. ఒక పిలియన్ రైడర్ బొమ్మగోని నరేష్ గాయపడ్డాడని తెలిపారు. కేసు నమోదు చేసుకొని పంచనామ నిర్వహించి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు మునుగోడు పోలీసులు తెలిపారు.

# విద్యుత వైర్లు చోరీ చేసిన వ్యక్తుల అరెస్ట్



**కోదాడ శాసనసభ సెప్టెంబర్ 27:** సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలోని తొగర్రాయి సబ్‌స్టేషనలో విద్యుత తీగలు, సామగ్రి, కేబుల్స్ చోరీ చేసిన వ్యక్తులను అరెస్ట్ చేసి కోదాడ మున్సిఫ్ కోర్టు లో హాజరుపరిచినట్లు రూరల్ ఎస్ఐ అనిల్‌రెడ్డి తెలిపా రు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇటీవల వచ్చిన వరదల వల్ల విద్యుత స్తంభాలు కొట్టుకుపోయి, కరెంట్ స్తంభాలు తెగిపోయి మండలంలో భారీ నష్టం జరిగింది. కొట్టుకుపోయిన విద్యుత స్తంభాల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేసేందుకు, వాటికి వి ద్యుత తీగలు లాగేందుకు తీసుకువచ్చిన సామగ్రిని అధికారులు తొగర్రాయి సబ్‌స్టేషనలో భద్రపరిచారు. ఈ నెల 16వ తేదీ రాత్రి గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామానికి చెందిన దాసరి వంశీ, కోదాడ మండలం తొగర్రాయి గ్రామానికి చెందిన నామాల వీరబాబు ఇరువు రూ కలిసి సబ్‌స్టేషనకు ఉన్న తాళం పగులగొట్టి అందులో 2,200 మీటర్ల వైరు, 321 మీటర్ల కేబుల్ వైరు చోరీ చేశారు.శుక్రవారం ఉదయం తెల్లవారుజామున ఆ సామగ్రిని విజయవాడలో విక్రయించేందుకు తొగర్రాయి నుంచి ఆటోలో కరెంట్ వైర్లను తీసుకెళు తున్నారు. ఈ క్ర మంలో నల్లబండగూడెం క్రాస్ రోడ్డు వద్ద పోలీసులు వారిని పట్టుకుని చోరీ చేసిన వైరు, కే బుల్ వైర్లు, విద్యుత సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ. 2లక్షల వరకు ఉంటుందని అధికారులు తెలిపారు. విద్యుత ఏడీ వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో రిమాండ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## రిసెప్షన్ వేడుకలో వరుడును ఆశీర్వదించిన చండూరు మున్సిపల్ చైర్ పర్సన్ తోకల వెంకన్న



**చండూర్, సెప్టెంబర్ 27 శాసనసభ న్యూస్ :** చండూర్ మండలం ఉడతలపల్లి వి.ఎల్ .జి ఫంక్షన్ హాల్లో చండూర్ మున్సిపాలిటీ 1వ వార్డ్ కు చెందిన ఎండి.షరీఫ్ కుమారుడి రిసెప్షన్ వేడుకలో శుక్రవారం నాడు పాల్గొని వరుడును ఆశీర్వదించిన చండూరు మున్సిపల్ చైర్ పర్సన్ తోకల వెంకన్న. కార్యక్రమంలో ఆయన వెంట కోడి వెంకన్న,లక్ష్మణ్ దొర , పన్నాల లింగయ్య , రంగన్ బాయి వెంకన్న, కొత్త అంజిబాబు,లతీఫ్, రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

## మార్చిలోగా స్మార్ట్‌సిటీ పనులు పూర్తి చేయాలి

**కరీంనగర్ టౌన్ / శాసనసభ న్యూస్ - సెప్టెంబర్ 27:** స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు గడువు మార్చి-2025 వరకు పెండింగ్ పనులన్నిటినీ పూర్తి చేయాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సీడీఎంఏ కార్యాలయంలో దానకిశోర్ ఆధ్వర్యంలో కరీంనగర్ స్మార్ట్‌సిటీ బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మేయర్ యాదగిరి సునీల్‌రావు, స్మార్ట్‌సిటీ ఎండీ, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఎంఐయుడి అధికారి ప్రియాంక, ఈఎన్‌సీ, ప్రభుత్వ ప్రతినిధి, ఆర్వీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కరీంనగర్‌లో స్మార్ట్‌సిటీ ప్రాజెక్టులో చేపట్టిన పనులు, పెండింగ్ పనులతోపాటు 24 ఎజెండా అంశాలపై చర్చించారు. 61 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావలసి ఉందని మేయర్ సునీల్‌రావు బోర్డు దృష్టికి తీసుకెళ్లగా వాటిని విడుదల చేయించేందుకు ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్ సానుకూలంగా స్పందించినట్లు



తెలిసింది. ఈ సందర్భంగా దానకిశోర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 100 నగరాల్లో స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు పనులు చాలా మేరకు పూర్తయ్యాయని, మిగిలిన పనులు తుది దశకు చేరుకున్నాయని అన్నారు. కరీంనగర్‌లో స్మార్ట్‌సిటీ పనులు వేగంగా పూ-ర్తయ్యాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులన్నిటినీ మార్చి-25లోగా పూర్తయ్యేలా చూడాలని బోర్డు డైరెక్టర్లకు సూచించారు. ఈ పనులు పూర్తయ్యేందుకు అవసరమైన సహకారాన్ని అందిస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిసింది.

## చింతపల్లి మండల కేంద్రంలో

# విచ్చలవిడిగా సంచరిస్తున్న గ్రామ సింహాలు

- పలు పత్రికల్లో వార్తలు ప్రచురించినా చూస్తారు కానీ ప్రజల గోడు పట్టించుకోరు
- ఇప్పటికే 50 మందికి పైగా గాయపరిచినా మొద్దు నిద్రలో సంబంధిత అధికారులు.
- పంచాయతీ సెక్రెటరీ, ఎంపీడీవో, ఎమ్మార్వో లకు వినతి పత్రం అందజేత



**చింతపల్లి, సెప్టెంబర్ 27 శాసనసభ న్యూస్ ప్రతినిధి :**చింతపల్లి మండల కేంద్రంలో వీధి కుక్కలు వాడకు పదుల సంఖ్యలో విహరిస్తూ ప్రజలను, పిల్లలను, విద్యార్థులను, వృద్ధులను వెంబడించి వెంబడించి గాయపరుస్తున్నాయి. ఇప్పటికే మండల కేంద్రంలో 50 మందికి పైగా గాయపరిచాయి. చింతపల్లి మండల కేంద్రం లోని చింతపల్లి పాత ఊరు ఇన్స్పెక్షన్ బంగ్లా బీసీ కాలనీ చింతపల్లి చౌరస్తా లలో వందల సంఖ్యలో శునకాలు విహరిస్తూ అందులో కొన్ని పిచ్చికుక్కలు వెంబడించి మనుషులను కరుస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో గౌరారం గేటు వద్ద వినాయక విగ్రహాలు తయారు చేసే సునీల్, పావని కుటుంబం చింతపల్లి మండల కేంద్రంలో నివాసం ఉంటున్నారు. వీరికి రెండు సంవత్సరాల చిన్న కూతురు ఊర్మిళ ఆరు బయట ఆడుకుంటుండగా పిచ్చి కుక్క దాడిచేసి చిన్నారి తలను గాయపరిచింది. దాంతో 26 కుట్లు పడ్డాయి. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ నీలోఫర్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. చింతపల్లిలో కుక్కలు విచ్చలవిడిగా వీధుల్లో తిరుగుతూ ఇప్పటివరకు 50 మందికి పైగా గాయపరచగా ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకున్నారు. గత కొన్ని రోజులుగా మనుషులపై కుక్కలు దాడులు జరుగుతున్న నేపథ్యంలో పలు





పత్రికలలో మారుమోగుతున్నా పశు వైద్య సిబ్బంది, లేదా సంబంధిత అధికారులు స్పందించి వీధి కుక్కల దాడి నుండి ప్రజలను కాపాడాలని స్థానికులు పదేపదే కోరుతున్నారు. ఈ విషయంపై అధికారులు పంచాయతీ సెక్రటరీ ప్రదీప్, మండల అభివృద్ధి అధికారి సుజాత, తహసిల్దార్ రమాకాంత్ శర్మ లకు వినతి పత్రాలు అందించారు. అధికారులు స్పందించకపోతే గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని గ్రామ యువకులు తెలిపారు. అధికారులకు వినతి పత్రం అందించిన వారిలో వెన్నం శేఖర్, సోమరాజు ప్రదీప్, గంట జగదీష్ యాదవ్, మోర వెంకటరమణ, గుండ్లపల్లి లక్ష్మణ్, ఎండి సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టారీతిన హొటళ్లు, రెస్టారెంట్ల నిర్వహణ



**బెల్లంపల్లి, శాసనసభ :** జిల్లాలోని హొటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, దాబాల్లో అపరిశుభ్రత నెలకొంటుంది. రోజుల తరబడి నిల్వ చేసిన ఆహార పదార్థాలతో వంటకాలు తయారు చేస్తున్నారు. కుళ్లిన కూరగాయలు, మాంసం, నాణ్యత లేని పదార్థాలు, కాలం చెల్లిన మసాలాలు వినియోగిస్తున్నారు. హొటళ్ల నిర్వాహకులు నిబంధనలు పాటించకపోవడంతో ఆహార నాణ్యత ప్రశ్నార్ధకంగా మారుతోంది. ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు హొటళ్లను నామమాత్రంగా తనిఖీలు చేస్తుండడంతో హొటళ్ల నిర్వాహకులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల జిల్లా కేంద్రంతోపాటు పలు పట్టణాల్లో ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు హొటళ్లు, రెస్టారెంట్లలో తనిఖీలు చేపట్టారు. నిర్వాహకులు సరైన నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదనే విషయాలు వెలుగులోకి వచ్చాయి. జిల్లాలోని పలు ప్రాంతాల్లో 20కి పైగా కేసులు నమోదు చేసినట్లు జిల్లా ఆహార భద్రత అధికారులు తెలిపారు. జిల్లా కేంద్రంతోపాటు బెల్లంపల్లి, చెన్నూరు, లక్షెట్టిపేట, నస్పూర్, మందమర్రి, రామకృష్ణాపూర్ వంటి ప్రాంతాల్లో హొటళ్లు, రెస్టారెంట్లు, దాబాలు ఏర్పాటు చేస్తున్నారు. దాదాపు 1500లకు పైగా హొటళ్లు ఉన్నాయి. వీటిలో కొందరు నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. హొటళ్లు, రెస్టారెంట్ల యజమానులు బయట అందంగా అలంకరణ చేసి వంట గదుల్లో మాత్రం శుభ్రత పాటించడం లేదు. అపరిశుభ్రత వాతావరణంలో రోజుల తరబడి నిల్వ చేసిన ఆహార పదార్థాలతో వంటకాలు తయారు చేస్తున్నారు. అంతేకాకుండా చికెన్, మటన్, చేపలు నిల్వ ఉంచుతున్నారు. పలు హొటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో ఆహారం తయారు చేయడానికి వాడిన నూనెను మళ్లీ మళ్లీ వాడుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో హొటళ్ళ నిర్వాహకులు ఇష్టరీతిన వ్యవహరిస్తున్నారు. ఇటీవల హొటళ్లు, రెస్లారెంట్లు, దాబాల్లో తినే వారి సంఖ్య బాగా పెరిగింది. ఇదే అదనుగా కొత్తకొత్త హొటళ్లు, రెస్టారెంట్లు దర్శనమిస్తున్నాయి. ప్రధాన చౌరస్తాల వద్ద ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, బేకరీలు, మిర్చిబండ్లు, టిఫిన్ సెంటర్లు ఉన్నాయి. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ల నుంచి ఎలాంటి లైసెన్సులు పొందకుండానే హొటళ్లు నిర్వహిస్తున్నారు. వంటకాల తయారీలో వాడే వస్తువులను మార్కెట్‌లో తక్కువ ధరలకు లభించే వాటిని కొనుగోలు చేస్తున్నారు. వంటకాల్లో వివిధ రంగులను ఉపయోగిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అధికారులు తనిఖీలు చేయకపోవడంతో ఇష్టరీతిన హొటళ్లు నిర్వహిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. హొటళ్లు, రెస్టారెంట్లలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి. తనిఖీలు చేపట్టి నమూనాలను సేకరిస్తున్నాం. నాణ్యత ప్రమాణాలు పాటించని హొటళ్లు, రెస్టారెంట్లపై 20కి పైగా కేసులు నమోదు చేశాం. హొటల్లు, రెస్టారెంట్లు నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే ప్రజలు ఫిర్యాదు చేయాలి.

తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

కేంద్ర ప్రభుత్వంచే గుర్తించబడిన తెలంగాణ శాసనసభ
తెలుగు దిన పత్రికలో ఈ ప్రాంతాల్లో వార్తలు
సేకరించడానికి విలేకరులు కావలెను.
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు

నల్గొండ జిల్లాలో ఖాళీగా ఉన్న డేట్ లైన్లు

నల్గొండ జిల్లా: చందంపేట, డిండి, పి.ఏ.పల్లి, నాంపల్లి, మర్రిగూడ, గుర్రంపోడు, చండూర్, మునుగోడు, హాలియా, పెదవూర, నిడుమనూరు నల్గొండ, కనగల్, మిర్యాలగూడ, త్రిపురారం, కట్టంగూర్, తిప్పర్తి, నకిరేకల్ తదితర ప్రాంతలలో పనిచేయుటకు ఆసక్తిగల వారు క్రింది ఫోన్ నంబర్లకు సంప్రదించండి.

తెలంగాణ శాసనసభ దినపత్రిక నెట్‌వర్క్ ఇంచార్జ్ వెంకటేశ్
సెల్: 9949360937,9100900931